
Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 96 హైదరాబాద్ గురువారం 30 - 11 - 2023 పేజీలు : 08 వెల : 04







## ఓటింగ్ పెంచేందుకు దృష్టి

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది. ఇక ఓటింగ్ మిగలింది. తమ సపోర్టర్లు అందరితో ఓట్లు వేయించుకోవడానికి రాజకీయ పార్టీలు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తాయి. కానీ జనం ఆసక్తి చూపించపోతే మాత్రం ఓటింగ్ శాతం పెరగదు. దేశంలో ఇతర రాష్ట్రాలతో తెలంగాణలో పోలింగ్ శాతం కాస్త బెటర్ గానే ఉంటుంది. 70 నుంచి 75 శాతం మధ్య ఓటింగ్ నమోదవు




తోంది. కానీ పాతిక శాతం మంది ఓటింగ్ కు దూరంగా ఉండటం అంటే.. చిన్న విషయం కాదు. పైగా పట్టణాల్లో పోలింగ్ శాతం యాభై శాతం వరకే ఉంటోంది. ఎంత ఎక్కువ మంది ఓటు వినియోగించుకుంటే ప్రజాస్వామ్యం అంత బలంగా ఉంటుంది. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ప్రశ్నించి హక్కు ఇచ్చేది ఓటు. మన రాష్ట్ర .. దేశ స్థితిగతులనే మార్చే శక్తి ఓటుకు ఉంది. ఒక వ్యవస్థకు ప్రజా ప్రతినిధి ఎంత అవసరమో, ఆ ప్రజా ప్రతినిధిని ఎన్నుకునేందుకు ఓటు అంతే అవసరం. కానీ చాలా మంది ఓటును కేవలం ఎన్నికల ప్రక్రియగా, రాజకీయ తంతుగా భావిస్తున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలి, సమాజం పురోగతి సాధించాలి, మనం బాగుపడాలి అనే తాపత్రయం ఉండడమే కాదు ఓటూ ముఖ్యమే. అందుకే భారత ప్రజాస్వామ్య పరిరక్షణకోసం ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ఓటు వేయకపోతే పౌరుడిగా బాధ్యతల్లో ఫెయిల్ అయినట్లే. ఓటు హక్కు వల్ల రాజకీయాల్లో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది. ఫలితంగా ఎన్నికల్లో ప్రభావం చూపుతున్న కులం, మతం, ధనం లాంటి అంశాల ప్రభావం తగ్గే అవకాశం ఉంది. ఓటు విలువ తెలియక కొంత మంది ఓటింగ్‌కు దూరం అవుతుంటే, ఓటు ప్రాముఖ్యత తెలిసినా నిర్లక్ష్యంతో మరికొంత మంది ఓటు వేయటానికి అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో, విద్యావంతులు నివసించే ప్రాంతాల్లో 50 శాతం ఓటు నమోదు కావడమే

మిగతా 2లో..

## పోలింగ్ డే నేడే

### పోలింగ్ కు సర్వం సిద్ధం

> “ఎన్నికల సామగ్రి, సిబ్బందిని చేరవేసేందుకు ఉంచిన వాహనాలకు ముందే రూట్ మ్యాప్ ఇచ్చారు. ఆ ప్రకారమే వెహికల్స్ మూమెంట్ ఉంటుంది. వేరే దారిలో వెళ్లే పరిస్థితి ఉండకూదు. మార్గ మధ్యలో ఆప కూడదని కూడా ఆదేశాలు ఉన్నాయి. వాటికి జీపీఎస్ ట్రాకింగ్ ఉంటుందని ఏ జరుగుతుందో స్పష్టంగా తెలిసిపోతుందని ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులు అక్కడకు చేరుకుంటారని పేర్కొన్నారు.



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో పోలింగ్‌కు సర్వం సన్నద్ధమైంది. పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేశారు. దీని కోసం ప్రతి నియోజకవర్గానికి ఒక డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. అక్కడికే సిబ్బంది చేరుకొని తమకు కేటాయించిన సామగ్రిని కలెక్ట్ చేసుకోవాలని ఆదేశించారు. వచ్చే వారి కోసం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్దే ఫెసిలిటేషన్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును ఫెసిలిటీ సెంటర్‌లో కూడా వినియోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. అక్కడే ఎన్నికల సామగ్రి కలెక్ట్ చేసుకొని అక్కడి నుంచి ఏర్పాటు చేసిన వెహికల్స్‌లో పోలింగ్ కేంద్రాలకు చేరుకోనున్నారు. ఎన్నికల సామగ్రి,

మిగతా 2లో..

### రాజకీయ పార్టీ నేతల విరుద్ధ ప్రకటనలపై

## ఈసీ ఎలాంటి చర్యలు తీసుకుంటుంది?




తెలంగాణ వీణ, హైదరాబాద్ : ప్రతి సంవత్సరం భారతదేశంలో ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికల వేళ నాయకులపై చెడు మాటలు కూడా ఎక్కువగా వినిపిస్తుంటాయి. తాజాగా దేశంలోని ఐదు రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, తెలంగాణ మిజోరంలలో ఎన్నికల జరగుతున్నాయి. ఇప్పటికే 4 రాష్ట్రాల్లో ఎన్నికలు పూర్తి అయ్యాయి. నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్ నిర్వహించి, 5 రాష్ట్రాల ఓట్లను డిసెంబర్ 3వ తేదీన లెక్కించి, అదే రోజు ఫలితాలను వెల్లడిస్తారు. అయా రాష్ట్రాల్లో ఎన్నికల సమయంలో అనేక తప్పుడు ప్రకటనలు చేశారు.అయితే గత ఎన్నికల సమయంలో నేతల ప్రత్యక్ష ప్రకటనలు వచ్చేవి కావు. ఇటీవల కాలంలో నాయకులు తరచూ ఒకరిపై ఒకరు ప్రతికూల వ్యాఖ్యలు చేసుకుంటున్నారు. ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. దానిపై ఎన్నికల సంఘం నుండి షోకాజ్ నోటీసు కూడా వచ్చింది. ఎన్నికల సమయంలో నేతలు చేసే విరుద్ధ ప్రకటనలపై ఎన్నికల

మిగతా 2లో..

## బర్రెలక్క ఓటు ఎవరికి చేటు?



తెలంగాణ వీణ, మహబూబ్ నగర్ : బర్రెలక్క.. అలియాస్ శిరీష తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆసక్తిరేపుతున్న పేరు. నిరుద్యోగ సమస్యే ప్రధాన అజెండాగా అధికార బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ప్రచారం మొదలుపెట్టిన బర్రెలక్క ఇప్పుడు విపక్ష కాంగ్రెస్‌కు కంటిమీద కునుకులేకుండా చేస్తోందన్న వాదన వినిపిస్తోంది. కొల్లాపూర్ నుంచి బరిలో దిగిన బర్రెలక్క.. ఇప్పుడు అధికార పార్టీకి అడ్వాంటేజీగా మారే పరిస్థితులు కన్పిస్తున్నాయి. దీంతో బర్రెలక్క పేరు వింటేనే కాంగ్రెస్ నేతలు కంగారెత్తిపోతున్నారట?బర్రెలక్క.. బర్రెలక్క.. బర్రెలక్క.. ప్రస్తుతం సోషల్ మీడియాలో హోరెత్తిస్తున్న పేరు. అసెంబ్లీ ఎన్నికల్లో పెను సంచలనంగా మారిన పేరు. కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిరీష అలియాస్ బర్రెలక్క రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నిరుద్యోగ సమస్యపై చిన్నవీడియో తీసి.. అది బాగా వైరల్ కావడంతో ఫేమస్ అయిన బర్రెలక్క కొల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో మరింత ఫేమస్ అయ్యారు. ఇక ఆమెను ఆమె కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారనే ప్రచారం హైకోర్టు జోక్యంతో భద్రత కల్పించడంతో ఇంకాఇంకా ఫేమస్ అయిపోయారు బర్రెలక్క. అంతేకాదు ఆమెకు ఎన్నికల ఖర్చు కోసం జనమే విరివిగా విరాళాలివ్వడంతో పాటు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ, ప్రొఫెసర్ కంచె ఐలయ్య వంటి ప్రముఖుల తోపాటు న్యాయవాదులు, విద్యార్థులు, నిరుద్యోగులు ప్రచారానికి స్వచ్ఛందంగా రావడంతో ఈ ఎన్నికల్లో పొలిటికల్ స్టార్‌గా మారిపోయారు బర్రెలక్క.తన వీడియో వైరల్ అయిన తర్వాత, ఎన్నికల్లో పోటీ చేస్తానని బర్రెలక్క

మిగతా 2లో..

## టెంపుల్ రన్ కు కాంగ్రెస్ పార్టీ నేతలు

బిర్లా టెంపుల్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి కి తెలంగాణ కాంగ్రెస్ నేతల ప్రత్యేక పూజలు 2 లో..





## కేటీఆర్ దీక్షా దివస్

### ఈసీకి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్

- బీఆర్ఎస్ కార్యాలయంలో దీక్షా దివస్
- ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని కాంగ్రెస్ ఫిర్యాదు
- తెలంగాణ భవన్ లోపల నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని ఈసీ సూచన

తెలంగాణ వీణ, హైదరాబాద్ : మంత్రి కేటీఆర్ చేస్తున్న దీక్షా దివస్‌పై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో నేడు దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో దీక్షను చేపట్టారు. ఈ నేపథ్యంలో

మిగతా 2లో..

# పోలింగ్ డే నేడే

మొదటిపేజీ తరువాయి..
సిబ్బందిని చేరవేసేందుకు ఉంచిన వాహనాలకు ముందే రూట్ మ్యాప్ ఇచ్చారు. ఆ ప్రకారమే వెహికల్స్ మూమెంట్ ఉంటుంది. వేరే దారిలో వెళ్లే పరిస్థితి ఉండకూడు. మార్గ మధ్యలో ఆప కూడదని కూడా ఆదేశాలు ఉన్నాయి. వాటికి జీపీఎస్ ట్రాకింగ్ ఉంటుందని ఏ జరుగుతుందో స్పష్టంగా తెలిసిపోతుం దని ఏదైనా సమస్య ఉంటే వెంటనే అధికారులు అక్కడకు చేరుకుంటారని పేర్కొన్నారు.

**ఉదయం ఐదున్నరకు మాక్ పోలింగ్**

ఉదయం ఐదున్నరకే మాక్ పోలింగ్ నిర్వహించను న్నారు. ఆటైంకు అభ్యర్థుల ఏజెంట్లు పోలింగ్ కేంద్రంలో ఉండాలని అధికారులు ఆదేశించారు. పోలింగ్ ఏజెంట్లు ఈవీఎంలను టచ్ చేయడానికి వీల్లేదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. అందరి సమక్షంలో మాక్ పోలింగ్ జరిగిన తర్వాత ఉదయం ఏడు గంటలకు సాధారణ పోలింగ్ ప్రక్రియ మొదలు కానుంది. గురువారం ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదు వరకు పోలింగ్ జరగనుంది. నక్సల్స్ ప్రభావిత 13 నియోజకవర్గాల్లో మాత్రం సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిస్తారు మిగతా ప్రాంతాల్లో ఐదు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగనుంది. ఐదు గంటల వరకు క్యూలైన్‌లో ఉన్న వారికి ఓటు వేసుకునే హక్కు ఉంటుంది. పోలింగ్ కోసం ఎన్నికల సంఘం ఈసారి విస్తృత ఏర్పాట్లు చేసింది. తెలంగాణ వ్యాప్తంగా 35,655 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అక్కడ దివ్యాంగుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంది. వారు విజయవంతంగా ఓటు వేసి వెళ్లేందుకు వీలుగా 21 ,686 వీల్‌ఛైర్లు ఏర్పాటు చేసింది. 80 ఏళ్లుపైబడిన వారికి ఉచిత రవాణా సదుపాయం కూడా కల్పిస్తోంది. ఓటరు స్లిప్పులు, నమూనా బ్యాలెట్లు పంపిణీ చేసింది. దివ్యాంగుల కోసం బ్రెయిలీ లిపి ఉన్న ఓటరు స్లిప్‌లను పంపిణీ చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 644 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఇందులో 120పైగా కేంద్రాలను దివ్యాంగులే నిర్వహించనున్నారు. మరో ఆరువందల కేంద్రాలను మహిళలు నిర్వహించ నున్నారు. ఎన్నికల కోసం 375 కంపెనీల సాయుధ బలగాలు, 50వేల మంది స్థానిక పోలీసులను ఎన్నికల సంఘ వినియోగిస్తోంది. ఓటరు స్లిప్‌లను మాత్రం గుర్తింపు కార్డుగా పరిగణలోకి తీసుకోమని... ఓటరు ఐడీ కానీ వేరే ఇతర 12 రకాల ఐడీలు కానీ ఉండాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటరు స్లిప్పులపై ఎలాంటి గుర్తులు ఉండటానికి వీల్లేదని చెప్పింది. అలాంటి వాటిని మాత్రమే పోలింగ్ కేంద్రంలోకి అను మతి ఇస్తామని లేకుంటే తిరస్కరిస్తామని పేర్కొంది. ఓటు వేసేందుకు వచ్చిన వాళ్లు ఎవరూ ఫోన్లు తీసుకురా వద్దని అధికారులు సూచిస్తున్నారు. ఓట్లు వేసినప్పుడు సెల్ఫీలు, ఇతర ఫొటోలు తీయడానికి కూడా వీల్లేదని చెబుతున్నారు. అలాంటి ప్రయత్నాలు చేసిన వాళ్లు కచ్చితంగా శిక్షార్హులు అవుతారని హెచ్చరిస్తున్నారు.

**బందోబస్తుకు 150 కోట్లు**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేసింది కేంద్ర ఎన్నికల కమిషన్. ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లలో కనివిని ఎరుగని రీతిలో చర్యలు చేపట్టింది. ఎంత వ్యయమైనా సరే ప్రశాంతమైన వాతావరణంలో పోలింగ్ జరిపేందుకు ప్రాధాన్యత ఇచ్చింది. చీమ చిటు క్కుమన్నా వాలిపోయే భద్రతా బలగాలు. ఘర్షణలకు తావులేకుండా పటిష్టమైన పహారా. కేవలం ఎన్నికల బందోబస్తు కోసమే ఎన్నికల కమిషన్ అక్షరాల 150 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందట..తెలంగాణలో మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 119. ఇందులో సమ స్యాత్మకమైనవి 106. పోలింగ్ కేంద్రాలు 35,655. ఈ అసెంబ్లీ ఎన్నికల బందోబస్తు కోసం కేంద్ర ఎన్నికల సంఘం 375 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను వినియోగిస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం 50వేల మంది పోలీసులను కేటాయించింది. ఎన్నికల నిర్వహణకు బందోబస్తు ఖర్చు ఏకంగా 150 కోట్లు అవుతుందని ఈసీ అంచనా వేస్తోంది. ఈ ఎన్నికల్లో కేవలం బందోబస్తు ఖర్చు రూ. 150 కోట్లు.. కేంద్రం, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బలగాలతో పాటు ఎన్నికల విధుల్లో పాల్గొనే రాష్ట్ర పోలీసుల అలవెన్సులు, వాహనాలకు రూ.150 కోట్ల వరకు ఖర్చు వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ ఖర్చు అంతా రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి. గత ఎన్నికల్లో మొత్తం రూ.100 కోట్లు ఖర్చు కాగా.. ఇప్పుడు రూ.150 కోట్లకు చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.. షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి ఓట్ల లెక్కింపు పూర్తయి? ఫలితాలు వెలువడే వరకు పోలీసులు విధులు నిర్వహించాల్సి ఉంది. అక్టోబర్ 9 నుంచి రాష్ట్రంలో తనిఖీల కోసం 373 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 374 స్టాటిక్ సర్వెలెన్స్ బృందాలు, 95 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. కేంద్రం నుంచి పారా మిలటరీ బలగాలు ఇలా ఖర్చు పెరుగుతూ పోయింది.

## బర్రెలక్క ఓటు ఎవరికి చేటు

మొదటిపేజీ తరువాయి..
సోషల్ మీడియాలో ప్రచారం చేసినంతవరకు ఆమెపై ఎవరికీ ఎలాంటి అంచనాలు లేవు. కానీ, నామినేషన్ల ఉపసంహరణ, ఆ తర్వాత జరిగిన దాడి ఎపిసోడ్‌తో మొత్తం సీన్ మారిపోయింది. ప్రధాన పోటీదారులైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో సమానంగా క్రేజ్ తెచ్చుకుంది. దీంతో ఇప్పుడు ఆమె చీల్చబోయే ఓట్లు గెలుపు గుర్రాల జాతకాలను తారుమారు చేసే అవకాశం ఉండటంతో ప్రధాన పార్టీల అభ్యర్థులకు ముచ్చెమటలు పడుతున్నాయి. బర్రెలక్క గెలుస్తుందా? లేదా? గెలిచే వారి జాతకం తలకిందులు చేస్తుందా.. అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చగా మారిపోయింది. బర్రెలక్క పోటీ చేస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. 1952లో కొల్లాపూర్ నియోజకవర్గం ఏర్పడితే ఇప్పటివరకు 15 సార్లు అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఇందులో ఏకంగా తొమ్మిది సార్లు కాంగ్రెస్ పార్టీయే జయకేతనం ఎగురవేసింది. అధికార బీఆర్ఎస్ రెండు సార్లు, ఇండిపెండెంట్లు మూడుసార్లు, తెలుగుదేశం పార్టీ ఒకసారి గెలిచింది. 2012 ఉప ఎన్నికల్లోనూ 2014 సాధారణ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన హర్షవర్ధన్‌రెడ్డిని పార్టీలో చేర్చుకుని ఈ ఎన్నికల్లో నిలిపింది.ఇక ఈసారి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న సీనియర్ నేత జూపల్లి కృష్ణారావు 1999 నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2018లో తొలిసారిగా ఓడిపోయిన జూపల్లి.. ఈ ఎన్నికల ముందే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. కొల్లాపూర్ నియోజకవర్గ చరిత్ర పరిశీలిస్తే ఇక్కడ కాంగ్రెస్‌పార్టీకి స్ట్రాంగ్ క్యాడర్‌తోపాటు, మంచి హోల్డ్ ఉన్న విషయం తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఈ ఎన్నికల్లో గెలుస్తామని గట్టి నమ్మకం పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి.. బర్రెలక్క కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. నియోజకవర్గంలో గట్టి క్యాడర్‌తోపాటు ప్రభుత్వ వ్యతిరేక ఓటుతో ఈజీగా గెలుస్తామని అంచనా వేసిన కాంగ్రెస్ పార్టీకి బర్రెలక్క రూపంలో గట్టి సవాల్ ఎదురవుతోంది.నిరుద్యోగ సమస్యలపై పోరాటం.. ప్రభుత్వాధినేతలకు నిరసన తెలియజేయాలనే ఉద్దేశంతో బర్రెలక్క పోటీకి దిగితే అధికార పార్టీకి నష్టం జరుగుతుందని అంతా ఊహించారు. కానీ, నాటకీయ పరిణామాలతో బర్రెలక్కకు విస్తృత ప్రచారం లభించడంతోపాటు నిరుద్యోగులు, విద్యార్థులు, మేధావులు ప్రచారంలో హోరెత్తిస్తుండటంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను బర్రెలక్క భారీగా చీల్చే అవకాశం ఉందని ఆందోళన చెందుతోంది కాంగ్రెస్. బర్రెలక్క సైతం ప్రభుత్వానికి వ్యతిరేకంగాన.

## మంత్రి కేటీఆర్ దీక్షా దివస్

మొదటిపేజీ తరువాయి..
కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. రేపు పోలింగ్ ఉందని, 144వ సెక్షన్ అమలులో ఉన్న సమయంలో దీక్షా దివస్ ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని చెబుతూ కాంగ్రెస్.. ఈసీకి ఫిర్యాదు చేసింది. తక్షణమే దీక్షా దివస్‌ను నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కాంగ్రెస్ ఫిర్యాదు నేపథ్యంలో ఎన్నికల కమిషన్ స్క్వాడ్ తెలంగాణ భవన్‌కు వెళ్లి.. దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిలిపివేయాలని బీఆర్ఎస్ నేతలను కోరింది. అయితే ఇది కొత్త కార్యక్రమం కాదని, ఎప్పటి నుంచో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అయితే కార్యక్రమాన్ని తెలంగాణ భవన్ లోపల... నిబంధనలకు లోబడి నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు. దీంతో భవనం లోపల కార్యక్రమాన్ని నిర్వహించారు. దీక్షా దివస్ సందర్భంగా మంత్రి కేటీఆర్ రక్తదానం చేశారు.

## కుత్బుల్లాపూర్ లో ఓటర్లు ఉన్నట్టా లేనట్టా

తెలంగాణ వీణా,కుత్బుల్లాపూర్ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలోని శాసనసభ నియోజకవర్గాలలో ఇది ఒకటి.2007 సం॥లో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ ప్రకారం ఈ నియోజకవర్గం నూతనంగా ఏర్పడింది.ఇప్పటివరకు జరిగిన మూడు సార్వత్రిక ఎన్నికలలో 2009 సం॥లో 50.32% 2014 సం॥లో 48.3% 2018 సం॥లో 56.05 % ఓట్ల శాతం పోలయ్యాయి.ఈ నియోజకవర్గంలో 3 మండలాలు 3 మున్సిపాలిటీలు కొంత జిహెచ్ఎంసి ఏరియా కలిగి ఉంది.విద్యావంతులు,ఐటీ నిపుణులు,జీడిమెట్ల ఇండస్ట్రీ కారిడార్ కలిగి ఉండి భిన్న ప్రాంతాల ఓటర్లు నివాసముంటున్న ఈ నియోజకవర్గంలో రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్న ఓటర్లు ఓటింగ్లో పాల్గొనడానికి ఆసక్తి చూపడం లేదు.ఎన్నికల సంఘం అధికారులు వివిధ రకాల ప్రచారం మాధ్యమాల ద్వారా ప్రజాస్వామ్యంలో ఓటు యొక్క విలువని తెలియజేసేలా అవగాహన కలిగిస్తున్నప్పటికీ అర్బన్ ప్రాంతమైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తక్కువగా పోలవడం అనేది గత మూడు ఎన్నికల నుండి జరుగుతున్నది.2023 ప్రస్తుతం జరిగే సార్వత్రిక ఎన్నికలలో 6,39,548 ఓటర్లు ఉన్నారు.గత ఎన్నికల కన్నా ఎంత శాతం ఓటింగ్ పెరుగుతుందో వేచి చూడాలి.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి

తెలంగాణవీణ, మల్కాజిగిరి ; బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేణునాయుడు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో పార్టీ నాయకులు వ్యవహరించిన తీరుపట్ల విరక్తి చెందిన వేణునాయుడు మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి , ఎమ్మెల్యే మైనంపల్లి సమక్షంలో తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువాతో మైనంపల్లి హన్మంతరావు స్వాగతం పలికారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారనీ, కాంగ్రెస్ కు అనుకూల వాతావరణం నెలకొందని, రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ విజయానికి తన వంతుగా పనిచేస్తానని వేణునాయుడు తెలిపారు.



## కాప్రాలో యథేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

**దర్జాగా కబ్జాల పర్వం...**
**ప్రభుత్వ స్థలాల్లో ఆగని భూకబ్జాలు**
**మెండుగా అధికారుల అండదండలు ?**

తెలంగాణవీణ, కాప్రా ; కాప్రా మండల రెవిన్యూ పరిధి లోని ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. అసలే ఎన్నికల సమయం అధికారులు తమ విధుల్లో బీజీగా ఉంటారు. ఇదే అదనుగా బావించిన భూ కబ్జాదారులు పక్కాగా పథకం ప్రకారమే చక్రం తిప్పుతున్నారు. ప్రభుత్వ స్థలంలో దర్జాగా నిర్మాణాలు చేపడుతున్నారు. కాప్రా మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 199లోని ప్రభుత్వ భూమిలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొసాగుతున్నాయి. కబ్జాదారులు ఎన్నికల వేళ అదను చూసుకుని పక్కాగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జమ్మిగడ్డ స్మశాన వాటిక సమీపంలోని ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నారు. గతంలో గుట్టుగా రాత్రి వేళలో చేపట్టే నిర్మాణాలు నేడు దర్జాగా పగటి వేళల్లోనే యథేచ్ఛగా అక్రమ కట్టడాలను చేపడుతున్నారు. రెండు రోజుల్లోనే విచ్చలవిడిగా పదుల సంఖ్యలో నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు పత్తా లేకుండా పోయారు. అప్పుడే నిర్మాణాలు చేపట్టడం వెంటనే గదులకు సున్నాలు, రంగులు వేయటం, నివాసాలు ఏర్పాటు చేసుకోవటం ఇదంతా చకచకా జరిగిపోతునే ఉన్నాయి. ఇంత జరుగుతున్నా అధికారులు ఇటువైపు చూడకపోవటం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదంతా ఇటు అధికారులు, అటు స్థానిక ప్రజాప్రతినిధుల కన్నుసన్నల్లోనే కొనసాగుతున్నాయనే ఆరొపనలు వినిపిస్తున్నాయి. ఒకటి,





రెండు గధుల నిర్మాణాలు చేపడితేనే సహించని అధికారులు ఏకంగా పదుల సంఖ్యల్లో అక్రమ నిర్మాణాలు పూర్తి చేసుకుని, మరిన్ని నిర్మాణాల పనులు శరవేగంగా కొనసాగిస్తూ అధికారులకే కబ్జాదారులు సవాల్ విసురుతున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా అధికారులు వ్యవహరిస్తోన్న తీరు, కబ్జాదారులకు అండగా నిలుస్తున్నారనే విమర్శలకు మరింత బలాన్ని సమకూర్చుతోంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఓటింగ్ పెంచేందుకు దృష్టి

మొదటిపేజీ తరువాయి..
గగనమైపోతోంది. అభ్యర్థులు ఎవరూ నచ్చక ఓటు వేయడానికి దూరంగా ఉండే వాళ్ళని పోలింగ్ కేంద్రాలకు రప్పించడానికి ఎన్నికల సంఘం 'పై అభ్యర్థులు ఎవరూ కాదు ఆప్షన్ చేర్చిన ప్రయోజనం కానరావడం లేదు. ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంలో ఉన్నతమైన చట్టసభలలో నిజాయితీపరులు, సమర్ధులు, సేవా గుణం ఉన్నవారు పోటీ చేసి గెలుపొందడం వల్ల రాజ్యాంగ నిర్మాతలు కలలు కన్న దేశ భవిష్యత్తుకు, సమాజ నిర్మాణానికి పునాదులు పడతాయి.
2019లో జరిగిన 17వ లోకసభ ఎన్నికల్లో 67 శాతం మాత్ర మే ఓటింగ్ నమోదయింది. పట్టణాల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటోంది. ముఖ్యంగా హైదరాబాద్ వంటి సిటీల్లో రాను రాను పోలింగ్ తగ్గుతోంది. 2014లో హైదరాబాద్‌లో 53శా తం పోలవగా 2018లో 51 శాతం మాత్రమే నమోదైంది. విద్యావంతులు ఉండే నగరం.. చైతన్యవంతులయిన నగరం.. ఓటు హక్కు తెలిసిన నగరంలో.. ఇలా తక్కువ ఓటింగ్ ఎందుకు నమోదవుతోంది..?., ఒక్క సారి కాదు.. హోరాహోరీగా ఎన్నికలు జరిగి.. దాదాపు ప్రతి ఇంట్లోనూ.. ఎన్నికల గురించి... చర్చ జరిగే రోజులు ఇవి. ఇలాంటి సందర్భాల్లోనూ.. ఓటింగ్ ఎందుకు తక్కువ నమోదవుతోంది. సెలవు ఇచ్చి మరీ ఓటు వేయమంటే.. ప్రజలు వేయడం లేదనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. దేశంలో ప్రజాస్వామిక ఫలాలు అధికంగా అనుభవిస్తున్న విద్యావంతులు, పట్టణ ప్రాంతాలు, మహానగరాల్లోని సంపన్న వర్గాలు ఓటింగ్ పట్ల అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు. దీనికి భిన్నంగా ప్రజాస్వామ్య ప్రయోజనాలకు దూరంగా ఉన్న వర్గాల ప్రజలే ఓటు వేయడానికి ఉత్సాహాన్ని ప్రదర్శిస్తూ తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేరుస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఓటింగ్ శాతాన్ని పెంపొందించడానికి ఎన్ని చర్యలు తీసుకుంటున్న ప్రయోజనం కనిపించడం లేదు. అనేక దేశాల్లో ఓటు హక్కును వినియోగించుకోవడం తప్పనిసరి. బెల్జియం, ఆస్ట్రేలియా, సింగపూర్ లాంటి దేశాల్లో ఓటు వేయనట్లయితే జరిమానాలు విధిస్తారు. భారత దేశంలో కూడా నిర్బంధ ఓటింగ్ విధానం ప్రవేశపెడితే ప్రయోజనం ఉంటుందనే చర్చ రావడానికి కారణం... 30 శాతం మంది ప్రజలు ఓటింగ్ కు దూరంగా ఉంటూండమే. అయితే ఓటు వినియోగం పర్సంటేజీ తక్కువగా నమోదవడానికి ఓటర్ల జాబితాలో పొరపాట్లు కూ? కారణమన్న విమర్శలు ఉన్నాయి. ఓటరు గుర్తింపు కార్డులున్నా ఓటరు జాబితాలో పేరు లేకపోవటం, దరఖాస్తు చేసుకున్నా.. ఓటు ఇవ్వకపోవడం... అలాగే.. ఊళ్లలో ఓట్లు ఉన్నా.. డూప్లికేటింగ్ ఎక్కువగా ఉండటం వల్ల ఈ పరిస్థితి తలెత్తింది. ఊళ్లలో ఓట్లు ఉన్న వారు. తమ ఊరి నుంచి వచ్చే ఒత్తిడి.. రానుపోను చార్జీలకు తోడు పైన ఎంతో కొంత రాజకీయ పార్టీలు ఇస్తూండటంతో ఊళ్ల లోనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళ్తారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓటింగ్ శాతం తక్కువగా ఉంది. ఇక్కడ తప్పు ఓటర్లదే కాదు.. సమగ్రంగా ఓటర్ జాబితా తయారు చేయాల్సిన వారిది కూడా ఉంది. ప్రజాస్వామ్యానికి మూలం ఓటు కాబట్టి అన్ని వైపుల నుంచి ఓటు విషయంలో పవిత్రంగా వ్యవహరిస్తే మన ప్రజాస్వామ్యం ఎప్పటికీ సజీవంగా ఉంటుంది.

## రాజకీయ పార్టీ నేతల విరుద్ధ ప్రకటనలపై ఈసీ ఎలాంటి చర్యలు తీసుకుంటుంది?

మొదటిపేజీ తరువాయ..
సంఘం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో, అందుకు ఎలాంటి నియమ నిబంధనలు విధిస్తారో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎన్నికల సంఘం ఏం చేయగలదు..?**

మతం, కులం, జన్మస్థలం, నివాసం, భాష మొదలైన అంశాలపై రాజకీయ పార్టీ కానీ, నేతలు గానీ ద్వేషపూరిత ప్రకటన చేస్తే కఠిన చర్యలు ఉంటాయంటుంది భారత ఎన్నికల సంఘం. గత ఏడాది సుప్రీంకోర్టులో పిఐఎల్ విచారణ సందర్భంగా ఎన్నికల కమిషన్ ఇదే విషయాన్ని స్పష్టం చేసింది. ఇది రెండు పార్టీల మధ్య శత్రుత్వాన్ని పెంచినట్లయితే, అతను దానిపై ఎటువంటి నిర్దిష్ట చర్య తీసుకోలేరు. దీని ఆధారంగా ఏ రాజకీయ పార్టీ గుర్తింపును ఉపసంహరించుకోవడం లేదా రద్దు చేయడం లేదా దాని పార్టీ నేతలను అనర్హులుగా ప్రకటించడం వంటి వాటికి చట్టబద్ధమైన హక్కు లేదని ఎన్నికల సంఘం చెబుతోంది. అయితే, దీని తర్వాత కూడా, తప్పుడు ప్రకటనలు చేసే నాయకులపై చర్యలు తీసుకోవడానికి ఎన్నికల సంఘం సహాయంతో కొన్ని పద్ధతులు ఉన్నాయి.

**ఎన్నికల సమయంలో కమిషన్ ఏమి చేయగలదు?**

వాస్తవానికి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సమయంలో వక్రబుద్ధి గల ప్రకటనలను నిషేధించడానికి ఎన్నికల సంఘం తన మోడల్ ప్రవర్తనా నియమావళిని గత సంవత్సరం సవరించింది. ఎన్నికల సమయంలో ఏదైనా అభ్యర్థి లేదా అతని ఏజెంట్ ఏదైనా ప్రసంగం సమయంలో మతం, కులం, జన్మస్థలం, నివాసం, భాష వంటి రెండు పార్టీల మధ్య శత్రుత్వాన్ని పెంచే అంశాలపై ప్రకటన చేస్తే, అతను దానిపై కఠిన చర్యలు తీసుకోవచ్చు. ఈ చర్యలో ఎన్నికల సంఘం అభ్యర్థికి షోకాజ్ నోటీసు జారీ చేయవచ్చు. కొంత కాలం పాటు అనుచి వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై, ఎన్నికల ప్రచారాన్ని నిషేధించవచ్చు. ఇది కాకుండా, ఎన్నికల సంఘం ఐపిసిలోని కొన్ని సెక్షన్ల సహాయంతో అనుచిత వ్యాఖ్యలు చేసిన నాయకులపై కూడా చర్యలు తీసుకోవచ్చు. సెక్షన్ 153ఎ ప్రకారం, ఒక వ్యక్తి మతం, కులం, నివాసం, పుట్టిన ప్రదేశం, భాష మొదలైన వాటి ఆధారంగా వివిధ సమూహాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహిస్తే అతనిపై చర్య తీసుకోవచ్చు.తప్పుడు ప్రకటనలు చేసే నాయకులపై ఎన్నికల సంఘం కఠినంగా వ్యవహరించే సెక్షన్లు ఇవేః

**సెక్షన్: 153ః ?**

జాతీయ సమైక్యతకు విఘాతం కలిగించే దావాలు.

**సెక్షన్: 295ం**

ద్వేషపూరిత చర్య లేదా మతపరమైన మనోభావాలను దౌర్జన్యం చేసే ఉద్దేశ్యం.

**సెక్షన్: 298**

మతపరమైన మనోభావాలను దౌర్జన్యం చేసే ఉద్దేశ్యంతో చేసిన ప్రసంగం.

**సెక్షన్: 505 ?** దుర్మార్గపు ప్రకటనలు చేయడం.

## టెంపుల్ రన్ కు కాంగ్రెస్ పార్టీ నేతలు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ నేతలు బిర్లా టెంపుల్ లో శ్రీ వేంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేశారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఇంఛార్జి ఠాక్రే, అంజన్ కుమార్ యాదవ్ , మల్లు రవి తో పాటు పలువురు కీలక నేతలు ఈ పూజల్లో పాల్గొన్నారు. వేంకటేశ్వర స్వామి ముందు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు పెట్టి పూజలు చేశారు. తర్వాత నాంపల్లి దర్గాలను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవాలని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి. కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన హైదరాబాద్లోని చార్మినార్ను వద్దనున్న భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల ఎన్నికలు అయిపోయాయని, తెలంగాణలో గురువారం ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, ప్రజలెవరూ డబ్బులు సహా ఇతర ప్రలోభాలకు లొంగకుండా.. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రజలు, దేశ ప్రజల మీద భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రజలపై భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, తెలంగాణ రాష్ట్రం అవినీతి రహిత, ప్రజాస్వామ్యయుత రాష్ట్రంగా వెల్లివిరియాలని అమ్మవారిని కోరుకున్నట్లు వెల్లడి రచారు.రేవంత్ రెడ్డి ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటికీ కొడంగల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో ఆయన తరపున ఎన్నికల బాధ్యతలను ఆయన సోదరులు చూసుకుంటున్నారు. టీ పీసీసీ చీఫ్ గా ఆయన రాష్ట్రం మొత్తం విస్తృతంగా పర్యటించార. అభ్యర్థులకు వచ్చే సమస్యలు.. అధికార పార్టీ నుంచి వచ్చే ఇబ్బందులను అధిగమించేందుకు గాంధీభవన్ లో ఓ ప్రత్యేక వార్ రూమ్ ను ఏర్పాటు చేశారు. రేవంత్ రెడ్డి కూడా అభ్యర్థులకు అందుబాటులో ఉంటున్నారు ఎలాంటి అవసరం వచ్చినా తక్షణం స్పందిస్తున్నారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేసిన ఆమరణదీక్ష ప్రారంభించిన తేదీ సందర్భంగా దీక్షా దివస్ ను బీఆర్ఎస్ నేతలు నిర్వహిచంకున్నారు. ఎ?నికల కోడ్ కారణంగా బయట ఎక్కడా కార్యక్రమాలను నిర్వహించలేదు. పలు చోట్ల పార్టీ కార్యాలయాల్లోనే నిర్వహించారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ రక్తదానం


### కోర్టు ధిక్కరణ

## ఐఏఎస్ లకు జైలు శిక్ష




తెలంగాణ వీణ, విజయవాడ : కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని ఇద్దరు ఐఏఎస్‌లకు నెల రోజుల జైలు శిక్ష విధిస్తూ ఏపీ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. ఐఏఎస్ అధికారులు జె. శ్యామలరావు, పోలా భాస్కర్‌కు జైలు శిక్ష విధించింది. ఇద్దరు ఐఏఎస్‌లకు రూ. వెయ్యి చొప్పున జరిమానా కూడా విధించారు. నీరు`చెట్టు అంశంపై హైకోర్టు ఆదేశాలను ధిక్కరించారని హైకోర్టు తేల్చింది. వచ్చే నెల 8లోపు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ వద్ద లొంగిపోవాలని హైకోర్టు ఆదేశించింది. 2019 ముందు రాష్ట్రంలో జరిగిన నీరు`చెట్టు పనుల బిల్లులు కూడా ఇప్పటికీ చెల్లించలేదు. అవన్నీ చాలావరకు చిన్న మొత్తాలే. వీరంతా కోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం ఆదేశించినా బిల్లులు చెల్లించకపోవడంతో కోర్టు ధిక్కరణ కేసులూ నమోదయ్యాయి. ఈ ధిక్కరణ కేసులకు సంబంధించినవే ఇంకా రూ.270 కోట్ల మేర చెల్లించాల్సి ఉంది. ఇవికాక మరో రూ.400 కోట్లకు పైగా పెండిరగ్ బిల్లులు ఉన్నాయి. వాటిని తక్షణమే చెల్లించాలని కాంట్రాక్టర్లతో పాటు బిల్డర్ల అసోసియేషన్ వరుసగా వినతులు సమర్పిస్తున్నా చెల్లించలేదు. రహదారులు భవనాల శాఖ గత ఆర్థిక ఏడాదిలోనే బిల్లులు చేసి చెల్లించాల్సిన బకాయిలు రూ.332 కోట్లు పెండిరగ్‌లో ఉన్నాయి. బడ్జెట్ మంజూరు లేక దాదాపు రూ.500 కోట్ల బిల్లులు సీ.ఎఫ్.ఎమ్.ఎస్.లో అప్‌లోడ్ చేయలేదు. పంచాయతీరాజ్‌శాఖలోనూ రూ.430 కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉంది. వీటికి చెల్లింపులు చేయకపోవడంతో బాధితులు కోర్టుకు వెళ్లారు. చెల్లించాలనికోర్టు తీర్పు ఇచ్చినా చెల్లించకపోగా.. ఎంపిక చేసుకున్న కొందరికే మంజూరు చేస్తూ.. మిగిలిన వారి విషయంలో వివక్ష చూపుతోంది. హైకోర్టు జోక్యంతో కొంతమందికి ఉపశమనం లభించినా.. ప్రభుత్వం బిల్లులను చెల్లించలేదంటూ హైకోర్టులో దాఖలైన కోర్టు ధిక్కరణ వ్యాజ్యాల సంఖ్య వేలల్లో ఉంది. నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ ప్రకారం.. 2023 అక్టోబర్ 23 వరకూ దేశ వ్యాప్తంగా లక్షా 17 వేల 324 కోర్టు ధిక్కరణ కేసులు హైకోర్టుల్లో పెండిరగ్‌ల్లో ఉన్నాయి. ఇందులో అత్యధికంగా అలహాబాద్ హైకోర్టులో 25 వేల 719 ధిక్కరణ కేసులుంటే.. రెండో స్థానంలో ఉన్న ఏపీ హైకోర్టులో 13 వేల 312 ధిక్కరణ కేసులు ఉన్నాయి. గతంలో కోర్టు ధిక్కరణ కేసుల్లో పలువురు ఐఏఎస్‌లకు ఇలాగే శిక్షలుపడ్డాయి. అయితే డివిజన్ బెంచ్ కు వెళ్లి ఎలాగోలా బయటపడ్డారు. శిక్షలు పడిన తర్వాత కోర్టు ఉత్తర్వులు అమలు చేసి బయపడ్డారు. ఇప్పుడు కూడా అదే చేస్తారా లేకపోతే.. జైలుకు వెళ్తారా అన్నది చూ?డాల్సి ఉంది.

## మొదటి వారం నుంచి ప్రజాక్షేత్రంలోకి బాబు



తెలంగాణ వీణ, కాకినాడ : స్కిల్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్టు తరువాత దాదాపు రెండున్నర నెలల పాటు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు స్టాండ్ స్టిల్ కు వచ్చేశాయి. ఆ పార్టీ మొత్తం చంద్రబాబు అక్రమ అరె?స్టునకు నిరసనలు, ఆందోళనలలో నిమగ్నమైపోయింది. మధ్యలో రాజమహేంద్రవరం జైలు వద్ద జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీ తెలుగుదేశం తో కలిసే ఎన్నికలకు వెడుతుందని ప్రకటించడం, ఆ తరువాత సమన్వయ కమిటీల ఏర్పాటు, వాటి సమావేశాలు, ఉమ్మడి మేనిఫెస్టో కమిటీలు ఇలా వరుస కార్యక్రమాలు జరిగినా క్షేత్రస్థాయిలో, ప్రజా సమస్యలపై ఆ పార్టీ శ్రేణులు, నేతలు కాన్ సన్ ట్రేట్ చేయలేదనే చెప్పాలి. మొత్తం పార్టీ దృష్టంతా చంద్రబాబు న్యాయపోరాటంపైనే కేంద్రీకృతమైపోయింది. ఈ తరుణంలో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు రెగ్యులర్ బెయిలు మంజూరు చేయడంతో ఇక ఇప్పుడు తెలుగుదేశం క్షేత్రస్థాయిలో యాక్టివ్ కావడంపై దృష్టిపెట్టింది. తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఆరంభం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగు దేశం శ్రేణుల్లో జోష్ పెరిగింది. దీనికి తోడు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి కూడా నిజం గెలవాలి యాత్రను త్వరలోనే ప్రారంభించనున్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు సమయంలో మనస్తాపానికి గురై మరణించిన వారి కుటుంబాలను పరామర్శించడానికి నిజం గెలవాలి పేరుతో నారా భువనేశ్వరి యాత్రచేపట్టిన సంగతి తెలిసిందే. చంద్రబాబు విడుదల కావడం, ఆయన నేత్ర చికిత్స, వైద్యపరీక్షలు వంటి కారణాలతో ఆమె యాత్ర కూడా తాత్కాలికంగా ఆగింది. అయితే ఇప్పుడు ఆమె నిజం గెలవాలి యాత్రను తిరిగి ప్రారంభించనున్నారు. వారానికి మూడు రోజుల పాటు ఆమె పర్యటన ఉండేలా కార్యక్రమాన్ని రూపొందించి అందుకు రూట్ మ్యాప్ కూడా సిద్ధం చేస్తున్నారు. అయితే తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు పర్యటనలు ఎప్పుటి నుంచి మొదలౌతాయన్న విషయంపై ఇంకా క్లారిటీ రాలేదని అంటున్నారు. సుప్రీం కోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్ లో ఉన్న సంగతి తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకూ చంద్రబాబు పర్యటనలపై స్పష్టత వచ్చే అవకాశం లేదని చెబుతున్నారు. వాస్తవానికి చంద్రబాబుకు మధ్యంతర బెయిలు సందర్భంగా విధించిన షరతుల గడువు ముగిసిపోయింది. ఆ తరువాత నుంచి ఆయన ప్రచారానికి, పర్యటనలకు ఎటువంటి షరతులూ ఉండవు. అయితే సుప్రీం కోర్టులో ఆయన క్వాష్ పిటిషన్ పై తీర్పు కూడా దాదాపుగా అదే రోజున వెలువడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎందుకంటే గురువారం ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు పిటిషన్ పై సుప్రీంలో విచారణ ఉంది. దాని కంటే ముందుగానే క్వాష్ పై తీర్పు వెలువరిస్తామని సుప్రీం బెంచ్ తెలిపిన సంగతి విదితమే.క్వాష్ పై సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువరించిన తరువాతనే చంద్రబాబు ప్రజాక్షేత్రంలోకి రావాలని భావిస్తున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇలా ఉండగా ఆయన మధ్యంతర బెయిలు ఆంక్షలు ముగిసిన అనంతరం గురువారం తిరుమల వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకుంటారు. సుప్రీంకోర్టులో క్వాష్ పై సానుకూల తీర్పు వచ్చిన తరువాత చంద్రబాబు కార్యాచరణ ప్రారంభమౌతుందని చెబుతున్నాయి. అందులో భాగంగా జనసేనాని పవన్ కల్యాణ్ తో కలిసి భారీ బహిరంగ సభలలో చంద్రబాబు ప్రసంగిస్తారని చెబుతున్నారు. వాటిలో తొలి సభను గ్రాండ్ గా నిర్వహించేందుకు ఇప్పటికే తెలుగుదేశం సన్నాహాలు చేస్తున్నది. హిందుపురం ఎమ్మెల్యే బాలయ్య సహా తెలుగుదేశం, జనసేన ముఖ్య నేతలంతా ఈ సభలో పాల్గొని ఇరు పార్టీలూ వచ్చే ఎన్నికలలో సమష్టిగా పని చేస్తున్నాయన్న సంకేతాలు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నట్లు చెబుతున్నాయి. ఈ సభా వేదిక నుండే ఉమ్మడి మేనిఫెస్టో ప్రకటించే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు.

# కోనసీమలో టిక్కెట్ల పోరు

తెలంగాణ వీణ, విజయవాడ : యువగళం పాదయాత్రతో పొలిటికల్ సమీకరణాల్లో మార్పు రాబోతున్నాయా? వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఆశించే వారు లోకేశ్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారా? అటు జనసేన పార్టీ ఇటు తెలుగుదేశం పార్టీ ఆశావాహులు లోకేశ్ మెప్పుకోసం ప్రయత్నాలు చేస్తున్నారా? ఈ యువగళం పాదయాత్రలో తమ అంగబలం, అర్ధబలం నిరూపించుకునేందుకు పోటీ పడుతున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మూడు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో అమలాపురం మినహా రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాలకు జనసేన పార్టీ ఇన్‌చార్జిలు లేరు. మరోవైపు పి.గన్నవరం నియోజకవర్గానికి టీడీపీ తరఫున పూర్తి స్థాయిలో ఇన్‌చార్జి నియామకం కూడా జరగలేదు. దీంతో ఈ యువగళం పాదయాత్రతోనైనా ఇన్‌చార్జిల నియామకం జరిగిపోతుందని టీడీపీ భావిస్తోంది. మరోవైపు జనసేన పార్టీ తరఫున ఆశావాహులు సైతం ఈ యువగళం పాదయాత్రతోనైనా ఇన్‌చార్జిలు, అభ్యర్థులపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంటుందని ఓ ప్రచారం జరుగుతుంది.ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలు అంటేనే రాజకీయంగా చైతన్యవంతమైన జిల్లాలు అని ఇప్పటికీ పేరుంది. ఈ జిల్లాల ప్రజల ఇచ్చిన తీర్పుపైనే రాజకీయ పార్టీలు ఆధారపడి ఉంటాయి. అందుకే ఈ ఉభయగోదావరి జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఫుల్ కాన్‌సెంట్రేషన్ పెడతాయి. ఇకపోతే ఈ ఉభయగోదావరి జిల్లాల్లో అత్యధిక నియోజకవర్గాలు ఏ పార్టీ గెలుపొందుతుందే ఆ పార్టీ అధికారంలోకి రావడం అనేది సెంటిమెంట్. అందుకే ఎన్నికల సమయానికి అన్ని పార్టీలు ఇక్కడ రెక్కలు కట్టుకుని వాలిపోతుంటాయి. ఇకపోతే డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గాలపై రాజకీయంగా హాట్ టాపిక్‌నడుస్తోంది. ఈ నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక అనేది అటు టీడీపీ ఇటు జనసేన పార్టీలకు పెద్ద సవాల్‌గానే మారింది. అంతేకాదు అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై మీనమేషాలు లెక్కిస్తోంది. అమలాపురం, పి.గన్నవరం నియోజకవర్గాల్లో వైసీపీ అభ్యర్థులే గత ఎన్నికల్లో విజయం సాధించారు. అలాగే



గత ఎన్నికల్లో రాజోలు నియోజకవర్గం నుంచి రాపాక వరప్రసాదరావు జనసేన నుంచి పోటీ చేసి గెలుపొందినప్పటికీ వైసీపీకి సానుభూతిపరుడిగా మారిపోయారు. ఇకపోతే అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాల్లో టికెట్‌పై టీడీపీ, జనసేనల మధ్య ఫైట్ నడుస్తోంది. నీకా నాకా సై అన్నట్లుగా అభ్యర్థులు పోటీ పడుతున్నటువంటి పరిస్థితి ఉంది.ఇకపోతే జిల్లాల విభజన అనంతరం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మూడు జిల్లాలుగా విడిపోయింది. అందులో ఒకటి డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఈ జిల్లాలో అత్యధికంగా మూడు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో అమలాపురం, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గం. ఈ మూడు నియోజకవర్గాల్లో అభ్యర్థుల ఎంపిక పొత్తులో భాగంగా టీడీపీ, జనసేనలకు కత్తిమీద సాములా మారింది. ఇకపోతే అమలాపురం నియోజకవర్గం నుంచి టీడీపీ ఇన్‌చార్జిగా అయితాబత్తుల ఆనందరావు ఉన్నారు. ఇకపోతే జనసేన పార్టీ నుంచి శెట్టిబత్తుల రాజబాబు పనిచేస్తున్నారు. ఇకపోతే వైసీపీ నుంచి మంత్రి పినిపే విశ్వరూప్ ఉన్నారు. వైసీపీ తరఫున పినిపే విశ్వరూప్ వచ్చే ఎన్నికల్లో బరిలో నిలిచే అవకాశం ఉంది. ఇకపోతే టీడీపీ, జనసేన పార్టీల నుంచి ఎవరు బరిలో ఉంటారనేది సస్పెన్స్‌గా మారింది. అయితే లోకేశ్ యువగళం సందర్భంగా తమ బల ప్రదర్శనలకు అటు ఆనందరావు ఇటు శెట్టిబత్తుల రాజబాబులు రెడీ అవుతున్నారు. అయితే శెట్టిబత్తుల రాజబాబు నాన్ లోకల్ కావడంతో లోకల్ వ్యక్తి, గతంలో ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి అయితాబత్తుల ఆనందరావుకు ఉమ్మడి అభ్యర్థిగా టికెట్ కన్ఫర్మ్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.ఇకపోతే పి.గన్నవరం నియోజకవర్గం అత్యధిక ప్రాధాన్యత కలిగిన నియోజకవర్గం. ఈ నియోజకవర్గానికి టీడీపీ, జనసేన పార్టీలు ఇన్‌చార్జిలను నియమించలేదు. దీంతో అటు టీడీపీ నుంచి ఇటు జనసేన పార్టీల నుంచి ఆశావాహులు తెరపైకి భారీగానే వస్తున్నారు. ఇకపోతే టీడీపీ నుంచి జాలెం సుబ్బారావు, మోకా ఆనంద్ సాగర్, మందపాటి కిరణ్ కుమార్, బొండాడ నాగమణిలు టికెట్ రేసులో ఉన్నారు. అయితే వీరిలో మోకా ఆనంద్ సాగర్, మందపాటి కిరణ్ కుమార్‌లు నాన్ లోకల్ అని తెలుస్తోంది. దీంతో పి.గన్నవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అయిన జాలెం సుబ్బారావు టికెట్ రేసులో ముందు వరుసలో ఉన్నారు. ఇకపోతే స్థానిక నాయకురాలు, పి.గన్నవరం సర్పంచ్ అయిన బొండాడ నాగమణి సైతం టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో టికెట్ రేసు టీడీపీలో వీరిద్దరి మధ్యే ఉంటుందనే ప్రచారం జరుగుతుంది. ఇకపోతే ఈ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పెనుమాల జాన్ బాబు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. 2019 ఎన్నికల అనంతరం జాన్‌బాబు నియోజకవర్గంలో పాగా వేసి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. అంతేకాదు పలు సేవాకార్యక్రమాలతో ప్రజల చెంతకు చేరుతున్నారు. జనసేన పార్టీ తరఫున అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసుకున్న నియోజకవర్గం కావడంతోపాటు గెలుపు ఓటములను కాపు సామాజిక వర్గం నిర్దేశిస్తారు కాబట్టి ఈసారి పి.గన్నవరం నియోజకవర్గం నుంచి ఉమ్మడి అభ్యర్థిగా జనసేన తరఫున బరిలో ఉంటారని తెలుస్తోంది. ఇందులో భాగంగా పెనుమాల జాన్‌బాబు బరిలో ఉండే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఆయన సతీమణి పెనుమాల దేవి సైతం ప్రజల్లో కలియతిరుగుతూ జనసేన పార్టీ కోసం కృషి చేస్తున్న సంగతి తెలిసిందే.ఇకపోతే రాజోలు నియోజకవర్గం కూడా ఎస్సీ రిజర్వుడ్. ఈ నియోజకవర్గానికి టీడీపీ ఇన్‌చార్జిగా గొల్లపల్లి సూర్యారావు పనిచేస్తున్నారు. ఇకపోతే జనసేన పార్టీ ఇన్‌చార్జిని ప్రకటించలేదు. ఈ నియోజకవర్గంలో జనసేన ప్రాబల్యం అత్యధికంగా ఉంది. 2019 ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ రెండు చోట్ల ఓడిపోయినప్పటికీ జనసేన అభ్యర్థిమాత్రం ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అయితే జనసేన పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన రాపాక వరప్రసాదరావు అనంతరం జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైసీపీకి అనుబంధంగా మారిపోయిన సంగతి తెలిసిందే. అయితే వచ్చే ఎన్నికల్లో రాపాకదే సీటు అని ఒక వైపు ప్రచారం జరుగుతున్న కొంతమంది డౌటే అంటున్నారు. ఇక టీడీపీ, జనసేనల విషయానికి వస్తే గొల్లపల్లి సూర్యారావు, జనసేన పార్టీ నేత బొంతు రాజేశ్వరరావుల మధ్య టికెట్ ఫైట్ నడుస్తోంది. జనసేనకే వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వాలని నియోజకవర్గానికి చెందిన ప్రజలు పట్టుబడుతున్నారు. ఈ నేపథ్యంలో టికెట్ జనసేనకు అయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

## ఉద్యోగుల లెక్కల ఆరా తీస్తున్న ఎన్నికల సంఘం

తెలంగాణ వీణ, నెల్లూరు : మరో నాలుగునెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. వాటితో పాటు ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. అందుకే ఏపీలోనూ ఎన్నికల సంఘం ఎన్నికల సన్నాహాలు ప్రారంభించింది. ఇప్పటికే ఓటర్ల జాబితా సవరణ చేస్తోంది. దీనిపై వచ్చే వివాదాల సంగతి పక్కన పెడితే ఎన్నికల సిబ్బంది ఎంపికపై ఈసీ దృష్టి పెట్టింది. అందులో భాగంగా ఎన్నికల నిర్వహణలో పాలు పంచుకునే ఉద్యోగుల వివరాలను ఈసీ కో?ంది. జిల్లాల్లోని అన్నిశాఖల వివరాలు, కేటగిరీల వారీగా పంపాలని కోరారు. అన్నిశాఖల అధికారులతోపాటు ఎన్నికల సంఘం ఆదేశాలతో విద్యాశాఖాధికారులు ఉపాధ్యాయుల వివరాలు కేటగిరీలవారీగా సేకరించి పంపనున్నారు. ఏపీ ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ అంశంలో ఉపాధ్యాయుల్ని దూరం పెట్టాలని అనుకుంటోంది. అందు కోసం 2022 నవంబరు 29న విద్యా హక్కు చట్టంలోని నిబంధనలకు వైసీపీ ప్రభుత్వం సవరణలు చేసింది. టీచర్లకు బోధన, విద్యా సంబంధిత అంశాలు మినహా ఎలాంటి బోధనేతర పనులు అప్పగించకూడదంటూ అప్పట్లో జీవో జారీచేసింది. ఒకవేళ ఏవైనా తప్పనిసరి పరిస్థితులు ఏర్పడి అదనపు సిబ్బంది అవసరమైతే... అన్ని శాఖల ఉద్యోగులను వినియోగించిన అనంతరం అవసరమైతే మాత్రమే టీచర్ల సేవలు వాడుకోవాలని స్పష్టంచేసింది. ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఉపాధ్యాయులే ఎక్కువగా కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉంటారు. అందుకే ఈసీ ప్రత్యేకంగా ఈ విషయాన్నితన ఉత్తర్వుల్లో పేర్కొంది. 2024 అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో ఉపాధ్యాయులను పీవోలుగా, ఏపీవోలుగా, ఇతర పోలింగ్ అధికారులుగా విధుల్లోకి తీసుకోవడంపై సంసిద్ధత జాబితాను సిద్ధం చేయాలంటూ ఎంఈవోలను కోరుతూ జిల్లా విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఆ వివరాలు క్యాడర్‌వైజ్‌గా డిసెంబరు 25లోపు జిల్లా ఎన్నికల అధికారికి పంపాలని జిల్లా ప్రజాపరిషత్, మున్సిపల్, మోడల్ స్కూల్, ఇతర పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు పంపారు.మరో వైపు కారణాలు ఏవైనా టీచర్లకు ఎన్నికల విధులు అప్పగించేందుకు ఏపీ ప్రభుత్వం వ్యతిరేకంగా ఉంది. అందుకే టీచర్లకు బదులుగా సచివాలయ సిబ్బందిని ఎన్నికలకు వినియోగించుకోవాలని ఈసీకి సూచించే అవకాశం ఉంది. అయితే నిబంధనల ప్రకారం.. బోధనేతర పనులు అప్పగించకూడదని ఏపీ ప్రభుత్వం చేసిన చట్టం ఏపీకే పరిమితం. ఎన్నికల సంఘానికి వర్తించదు. ఎన్నికల విధుల నుంచి ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలంటే ఎన్నికల కమిషనే దానిపై నిర్ణయం తీసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల నుంచి ఎంత మంది ఉద్యోగులు అందుబాటులో ఉన్నారు....ఎంతమంది ఎన్నికల విధులకు అవసరం అనే అంశాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎవరికైనా మినహాయింపు ఇవ్వాలా వద్దా అనేది ఎన్నికల కమిషన్ నిర్ణయిస్తుంది. అంటే ఎన్నికల విధుల్లో ఎంత మంది సిబ్బంది అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులు అవసరం, ఏఏ క్యాడర్ ఉద్యోగులకు ఏఏ విధులు కేటాయించాలి వంటి అంశాల్లో కేంద్ర ఎన్నికల సంఘమే తుది నిర్ణయం. అందుకే ఖచ్చితంగా ప్రభుత్వం ఎన్నికల సంఘం వద్ద అభ్యంతరం వ్యక్తం చేస్తుందని భావిస్తున్నారు. మరో వైపు ఎన్నికలను మ్యానిప్యులేట్ చేయడానికే వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థను ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి తీసుకు వచ్చారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇప్పుడు ఓటర్ల జాబితా ప్రక్రియ పూర్తిగా గందరగోళంగా మారడానికి వారే కారణం అంటున్నారు. సచివాలయ సిబ్బందిని బీఎల్‌వోలుగా నియమించారని .. వాలంటీర్ల సాయంతో వారు దొంగ ఓట్లు చేర్చడం... ఇతర ఓటర్లను తీసేయడం వంటివి చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఏపీలో పోలింగ్ సిబ్బంది నియామకం కూడా వివాదాస్పదం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే ఈ అంశంపై సిటిజన్స్ ఫర్ డెమొక్రసీ సంస్థ తరఫున మాజీ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలు చేశారు.




### ఏపీలో హైవోల్టేజ్ పాలిటిక్స్...

## ఎన్నికల ఖర్చు ఆందోళన

తెలంగాణ వీణ, విజయవాడ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడూ ఊహించనంత హైవోల్టేజ్ పొలిటికల్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ సారి మూడు ప్రధాన పార్టీలు తలపడుతున్నాయి. రెండు జాతీయ పార్టీలతో బీఆర్ఎస్ హోరాహోరీ తలపడుతుంది. ఎవరు ముందున్నారు.. ఎవరు వెనుకబడ్డారన్న సంగతి పక్కన పెడితే.. చివరి బాల్ వరకూ విజయం కోసం ప్రయత్నించడమే కీలకం. ఆ దిశగా రాజకీయ పార్టీలు ఎక్కడా తగ్గడం లేదు. పూర్తి స్థాయిలో తమ ఎఫర్ట్స్ పెడుతున్నాయి. ఎప్పటికప్పుడు ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు కౌంటర్ ఇవ్వడానికి తగ్గడం లేదు. అదే సమయంలో ఎలక్షనీరింగ్ విషయంలోనూ తమ సత్తా చూపిస్తున్నాయి. ఇప్పుడు ఎలక్షనీరింగ్ అంటే.. డబ్బులు ఖర్చు పెట్టడమే. తెలంగాణ రాజకీయాల్లో చివరి క్షణాల్లో మార్పులు తీసుకు రావడానికి రాజకీయ పార్టీలు చేయని ప్రయత్నాలు అంటూ లేవు. ఎంత తీవ్రంగా రాజకీయ పార్టీలు ప్రయత్నిస్తున్నాయనేది రైతు బంధు అంశంతోనే అర్థం చేసుకోవచ్చు. హరీష్ రావు వ్యాఖ్యల కారణంగా రైతు బంధు పంపిణీకి ఇచ్చిన అనుమతిని రద్దు చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. కానీ అసలు విషయం కంటే.. కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందనే ప్రచారం బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా చేశారు. రేవంత్ రెడ్డి రాసినట్లుగా ఉన్న ఓ లెటర్, కొన్ని మీడియా సంస్థల క్లిప్పింగ్‌తో విస్తృతంగా బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారం చేసింది. దీంతో రేవంత్ రెడ్డి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారని మండిపడాల్సి వచ్చింది. అయితే ఇక్కడ వాటిని నమ్మేవారు కూడా ఉంటారు బీఆర్ఎస్‌కు కావాల్సింది అదే. ఒక్క బీఆర్ఎస్ పార్టీకే కాదు.. ఏ పార్టీది అయినా అదే వ్యూహం. తప్పా ఒప్పా అన్నది కాదు. ప్రజల్ని నమ్మించగలిగి.. ఓటర్లను తమ వైపు తిప్పుకోవడమో.. లేదా.. ప్రత్యర్థి పార్టీకి వ్యతిరేకం చేయడమో కీలకంగా భావిస్తున్నారు. అందు కోసం.. తప్పొప్పులు అనే పారామీటర్స్ పెట్టుకోకుండా రాజకీయం చేస్తున్నారు. ఒకప్పుడు ఎన్నికల ప్రచారం అంటే.. పాంప్లెట్లు, గోడలపై పోస్టర్లు ఆ తర్వాత పత్రికల్లో ప్రకటనలు. వాటికే ఖర్చు తడిసి మోపెడవుతుంది. కానీ ఇప్పుడు కొత్త కొత్త ప్రచార పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో మొదటిది డిజిటల్ ప్రచారం. యూట్యూబ్ , వెబ్ సైట్స్, యాప్స్ ఏది ఓపెన్ చేసినా తెలంగాణ పార్టీల ప్రకటనలే కనిపిస్తున్నాయి. సోషల్ మీడియా ప్రచారానికి ఇప్పటి వరకూ బీఆర్ఎస్ పార్టీ కనీసం పది కోట్ల వరకూ ఖర్చు పెట్టి ఉంటుందని అంచనా. కాంగ్రెస్ పార్టీ కూడా ఏ మాత్రం తగ్గలేదు. బీఆర్ఎస్ అంత కాకపోయినా దాదాపుగా ఎనిమిది కోట్లు ఖర్చుపెట్టి ఉంటాయని చెబుతున్నారు. యూట్యూబ్ యాడ్స్, వెబ్ సైట్ ప్రకటనలు ఇలా డిజిటల్ ప్రచారం కోసం పెద్ద ఎత్తున రాజకీయ పార్టీలు ఖర్చు పెట్టాయి. ఇక పత్రికా ప్రకటనల గురించి చెప్పాల్సిన పని లేదు.



ప్రతి రాజకీయ పార్టీ ఫుల్ పేజీ ప్రకటనలు ఇస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీకి మేలు కలిగేలా కొత్తగా కర్ణాటక ప్రభుత్వం కూడా తెలంగాణలో ప్రకటనలు ఇచ్చింది. కానీ ఎక్కడా కాంగ్రెస్ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడిరది. తమ రాష్ట్రంలో అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పడమే ఉద్దేశం. ఈ ప్రకటనల ఖర్చు ఏ స్థాయిలో ఉంటుందో చెప్పడం కష్టం. పోలింగ్ వరకూ పత్రికల్లో ప్రకటనలు ఇచ్చుకునే అవకాశం ఉంది. అప్పటి వరకూ ఖర్చు పెడుతూనే ఉంటారు. ఇక బరిలో ఉన్నరాజకీయ పార్టీ అభ్యర్థి తాను గట్టిగా నిలబడ్డానని చెప్పుకోవాలని.. నిరూపించుకోవాని అనుకుంటే.. ఊహించనంత హంగామా చేయాలి. ర్యాలీలతో హోరెత్తించారు. సభలు.. సమావేశాలు పెట్టాలి. ఇలాంటి వాటికి అయ్యే ఖర్చు గురించి అంచనా వేయడం కష్టమే. ప్రధాన నేతలకు కొంత మంది అనుచరులు ఉన్నప్పటికీ.. ఎక్కువ మందిని రోజుకూలీ ఇచ్చి తెచ్చుకోవాల్సిందే. ప్రచారంలో జెండాలు పట్టుకుని తిరిగే వారందా దాదాపుగా రోజు కూలీలే. ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేదు. అన్ని పార్టీలు ఇష్టం వచ్చినట్లుగా ఖర్చు పెట్టేసుకుంటున్నాయి. ఎందుకంటే.. డూ ఆర్ డై ఎలక్షన్ లాగామారిపోయింది. తెలంగాణలో రాజకీయం రాజకీయంలా సాగుతోంది. దాడులు, దౌర్జన్యాలు, ఓటర్లజాబితాలో అవకతవకలు వంటి వివాదాలు లేవు. అయినా రాజకీయం హై వోల్టేజ్ పద్ధతిలో సాగుతోంది. అదే ఏపీలో ఎన్నికలు ఎలా జరుగుతాయన్నది మాత్రం ఊహించడం కష్టం. ఎందుకంటే అక్కడ ఉన్న పరిస్థితుల్ని చూస్తే దాడులు, దౌర్జన్యాలు చాలా కామన్. పోలీసు వ్యవస్థ పనితీరుపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఓటర్ల జాబితాలో అవకతవకలపై వస్తున్న ఆరోపణలు అన్నీ ఇన్నీ కావు. ఎలాగైనా రెండో సాగి గెలవాలని వైసీపీ.. అధికారం దక్కించుకోవాలని టీడీపీ, జనసేన కూటమి ప్రయత్నాలు చేస్తాయి. డూ అర్ డై అన్నట్లుగా తలపడతాయని చెప్పాల్సిన పనిలేదు. తెలంగాణలో ఉన్న పరిస్థితి రెండు, మూడిరతలు ఎక్కువ ఉద్రిక్త పరిస్థితి.. అంతకు మించి ఖర్చులు కూడా ఉంటాయనడంతో సందేహం లేదు. అందుకే.. తెలంగాణ ఎన్నికల పరిస్థితిని చూస్తున్న వారికి.. ఏపీలో ఎన్నికలు ఎలా ఉంటాయోనన్న ఆసక్తి ఏర్పడుతోంది.



# హైదరాబాద్

## పొలిటికల్ స్ట్రాటజీలు.. అంత వీజీ కాదు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : మారిన రాజకీయ పరిస్థితులు, సామాజిక మాధ్యమాలతో ఎన్నికల ప్రచార శైలి కొత్తపుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు ప్రచారం అంటే పత్రికలు, టీవీల్లో ప్రకటనలు, కరపత్రాల పంపిణీ, ఇంటింటి ప్రచారం? ఇలా ఉండేది. ఇదంతా కూడా అభ్యర్థికి అత్యంత సన్నిహితులో, పార్టీ ఇంఛార్జులో చూసుకునేవారు. క్షేత్రస్థాయిలో శ్రేణుల ద్వారా సమాచారం తెలుసుకుంటూ అందుకు తగ్గట్టుగా ప్రచార పద్ధతిని అనుసరించేవాళ్లు. కానీ? ఇప్పుడు పొలిటికల్ స్ట్రాటజీ/ కన్సల్టెన్సీ ఏజెన్సీలు వచ్చిన తర్వాత కొత్త ట్రెండ్ నడుస్తోంది. ఫీజు చెల్లిస్తే చాలు? గెలుపు వ్యూహాలు మొత్తం చూసుకుంటారు. గెలుపు కోసం అన్ని విధాల కృషి చేస్తుంటారు. గెలుపోటములు ఓటర్ల తీర్పుపై ఆధారపడి ఉంటాయి. కానీ? ఆ తీర్పును ప్రభావితం చేసేలా కూడా ట్రిక్స్ ప్లే చేస్తుంటారు. ఇప్పుడు రాజకీయాల్లో ఇదొక నయా ట్రెండ్ నడుస్తోంది.ఒకప్పుడు ఇంట్లో ఏదైనా ఫంక్షన్ ఉంటే? కూరగాయలు, వంట సామగ్రి తీసుకొచ్చి రకరకాల వంటకాలు తయారు చేసేవాళ్లం. ఉదయం ఫంక్ష ఉందంటే రాత్రంతా నిద్ర మానుకుని కూడా వంటకు కావాల్సిన ఏర్పాట్లు చేసుకునేవాళ్లం. కానీ? ఇప్పుడు క్యాటరింగ్ సిస్టమ్ వచ్చింది. ఏయే ఐటమ్స్ కావాలి?.? ఎంతమందికి కావాలి?? చెబితేచాలు. ఇప్పుడు పొలిటికల్ స్ట్రాటజీ/ కన్సల్టెన్సీ ఏజెన్సీలు వచ్చిన తర్వాత? అభ్యర్థుల పని కూడా ఇలాగే మారింది. అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం? ఈ ఏజెన్సీల పని. ఇందుకోసం తెర వెనుక అనుసరించే పద్ధతులు, శైలి చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. మనం రోజూ చూస్తున్న చాలా ప్రచారాలు? వాటి వెనుక జరుగుతున్న కుకింగ్ పద్ధతులు చూస్తే? అమ్మో ఇంత తతంగముందా..? అని ఆశ్చర్యం కలుగుతుంది.రోజూ సోషల్ మీడియాలో రకరకాల ట్రోలింగ్ వీడియోలు, మీమ్స్, పాజిటివ్, నెగిటివ్ క్యాంపెయినింగ్ కంటెంట్ చూస్తుంటాం. ఒక్కోసారి ఎవరో అభిమానించేవాళ్లో, విబేధించేవాళ్లో సొంతంగా చేసిన కంటెంట్ ఉండొచ్చు. కానీ.. ఓవరాల్‌గా మాత్రం కంటెంట్ అంతా కూడా ఆషామాషీగా ఎవరో చేసిన మెటీరియల్ కాదు. అదంతా ఆర్గనైజ్డ్ పద్ధతిలో వివిధ ఏజెన్సీలు రూపొందిస్తున్న క్రియేటివ్ కంటెంట్.హైదరాబాద్‌లో ప్రశాంత్ కిశోర్ ఐపాక్, సునీల్ కనుగోలు టీమ్ వంటి ప్రధాన ఏజెన్సీలతో పాటు సుమారు 50 సంస్థలు నడుస్తున్నాయి. విభాగాల వారీగా ఉద్యోగుల్ని శాశ్వత/తాత్కాలిక పద్ధతుల్లో నియమించు కుంటాయి. క్లయింట్స్‌కు కావాల్సిన సేవలు అందిస్తుంటాయి. ఉదాహరణకు క్షేత్రస్థాయిలో దశలవారీగా సర్వేలు చేస్తుంటారు. అక్కడి పరిస్థితులు, క్లయింట్ అనుకూల, ప్రతికూల పరిస్థితుల్ని తెలుసుకుంటారు. అందుకు తగ్గట్టుగా వ్యూహాలు రచిస్తారు. సమస్య ఏంటి? అధిగమించడం ఎలా అనే ప్రధానమైన విధిగా ఏజెన్సీలు నడుస్తుంటాయి

## 1952లో లక్ష... ఇప్పుడు 40 లక్షలు
## పదింతలైన అసలు ఖర్చు



తెలంగాణ వీణ, హైదరాబాద్ : స్వతంత్ర భారత దేశంలో 1952లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల వ్యవయ పరిమితి కేవలం రూ.లక్షగా ఎన్నికల సంఘం నిర్ణయించింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఎన్నికలను అత్యంత ప్రభావితం చేసే అంశం డబ్బు. ఇది ఎవరూ కాదనలేరు. ఈ నేపథ్యంలోనే డబ్బు విచ్చలవిడిగా అభ్యర్థులు ఖర్చు పెట్టకుండా ఎన్నికల సంఘం పలు నియమ నిబంధనలను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల నియమావళి ప్రకారం బరిలో నిలిచిన అభ్యర్థులు నిబంధనలు అనుసరించి వ్యయపరిమితి గరిష్టంగా రూ. 40 లక్షలుగా నిర్ణయించారు. అయితే ఈ వ్యయ పరిమితి తొలినాళ్లలో రూ. లక్ష మాత్రమే ఉండగా ఇంతింతై వటుడిరతై అన్నట్లు ఇప్పుడు రూ.40 క్షలకు చేరింది.స్వతంత్ర భారత దేశంలో 1952లో జరిగిన మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల వ్యవయ పరిమితి కేవలం రూ.లక్షగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ మొత్తంలోనే అభ్యర్థులు ఖర్చు చేసేవారు. నేటి తరహాలో ఇంత ఖర్చు, డబ్బుల పంపిణీ కూడా ఉండేది కాదు. దీంతో అప్పుడు రూ.లక్ష భారీగా అనిపించింది. తర్వాత 1962 నాటికి వ్యయ పరిమితి రూ.3లక్షలకు, 1971 ఎన్నికల్లో రూ.4 లక్షలకు, 1975 నాటికి రూ.5 లక్షలు చేరింది. 1984లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏకంగా రూ.10 లక్షలకు చేరగా, 1991 నాటికి రూ.12 లక్షలకు పెంచారు. ఆతర్వాత 1999లో రూ.15 లక్షల 2004 నాటికి రూ.17 లక్షలు, 2009లో రూ.26 లక్షలు, 2014లో రూ.28 లక్షల వ్యయపరిమితిని నిర్ణయించారు. 2018లో రూ.35 లక్షలు ఉండగా, ఇది ప్రస్తుత ఎన్నికల్లో రూ.40 లక్షలకు చేరుకుంది. ఎఇక వాస్తవ పరిస్థితి చూస్తే గడిచిన మూడు ఎన్నికల పరంగా చూస్తే ఎన్నికల సంఘం విధించిన వ్యయ పరిమితి కంటే.. అభ్యర్థులు పది రెట్లు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఎన్నికల్లో ఉన్నంత డబ్బు ప్రవాహం దేశంలోని ఏ రాష్ట్ర ఎన్నికల్లో లేదని ఈసీ కూడా గుర్తించింది. ప్రస్తుతం జరుగుతున్న ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను చూస్తే తెలంగాణలోనే 500 కోట్ల రూపాయలు పట్టుపడడం ఇందుకు నిదర్శనం. కనీసం రూ.50 కోట్లు ఖర్చు చేయనిదే ఎన్నికల్లో గెలవలేని పరిస్థితి. ప్రనస్తుతం కొన్ని నియోజకవర్గాల్లో రూ.100 కోట్లకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు.

## భైంసా లో అర్ధ రాత్రి ఉద్రిక్తత
### బీజేపీ అభ్యర్ధి బంధువు ఇంటిపై పోలీసుల దాడి
### అడ్డుకున్న బీజేపీ శ్రేణులు..ఘర్షణ

తెలంగాణ వీణ, నిర్మల్ : నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో అర్థ రాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది.ముధోల్ బీజేపీ అభ్యర్థి రామారావు పటేల్ బంధువు ఇంటిలో సమాచారం మేరకు ఎఫ్ఎస్టీ టీమ్ తో పోలీసుల సోదాలు నిర్వహించారు.సోదాలు చేస్తున్న సమయంలో పోలీసులు, బీజేపీ మధ్య ఘర్షణలో పలువురు పోలీసులకు , కార్యకర్తలకు గాయాలు అయినాయి.పలు కార్ల అద్దాలు కూడా ద్వంసం అయినాయి. బీజేపీకార్యకర్తలనుచెదరగొట్టి పలువురుని అదుపులోకి పోలీసులు తీసుకున్నారు. ఇంటిలో మహిళలు మాట్లాడుతూ తాము పడుకున్న సమయంలో అర్ధరాత్రి పోలీసులు తమ ఇంటి గేటు దూకి లోపలికి వచ్చరని,వచ్చేదుంటేబెల్ కొట్టి వస్తే బాగుండేదని,సివిల్ డ్రెస్ లో,మొఖనికి మస్కులు ధరించి ఉన్నారని,తము భయపడి మా బంధువులకు సమాచారం ఇచ్చామని అన్నారు. .పోలీసులు మాట్లాడుతూ టబబి టీమ్ సోదాలకు రావడంతో బందోబస్తుగా పోలీసులు రావడం జరిగిందని,పోలీసులపై బీజేపీ కార్యకర్తలు చేయి చేసుకొని కాలర్ పట్టుకున్నారుని,తమ పోలీసులకుగాయాలు అయినాయని, 144 సెక్షన్ అమలులో ఉన్నపుడు 50మంది వరకు ఒకే చోట ఎందుకు ఉన్నారని అందరిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కొత్త నెలలు...కొత్త మార్పులు




తెలంగాణ వీణ, హైదరాబాద్ : డిసెంబర్ నెల వచ్చేస్తోంది. ప్రతినెల ఒకటో తేదీన కొన్ని కీలక మార్పులు జరుగుతుంటాయి. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగం, ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలలో, వివిధ రకాల నిబంధనలు మారుతుంటాయి. మరి డిసెంబర్ 1వ తేదీ నుంచి ఎలాంటి నిబంధనలు అందుబాటులోకి రానున్నాయో తెలుసుకుందాం. గ్యాస్ సిలిండర్ ధరలో మార్పు: నెల మొదటి రోజు గ్యాస్ సిలిండర్ ధర మారుతుంది. గత కొన్నేళ్లుగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలో ఎలాంటి మార్పు ఉండకపోవచ్చు. కానీ వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరల్లో మార్పులు నిరంతరంగా కనిపిస్తున్నాయి. ఈ మార్పు నవంబర్ నెలలో రెండుసార్లు కనిపించింది. మొదటి తేదీన వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను పెంచారు. ఆ తర్వాత ధర రూ.2000కి పడిపోయింది. ఆ తర్వాత ధరలు తగ్గాయి. ఈసారి గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలలో కొంత మార్పు ఉండవచ్చు. లైఫ్ సర్టిఫికేట్: మీరు కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి, పెన్షన్ పొందుతున్నట్లయితే ఈ విషయం తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీరు లైఫ్ సర్టిఫికేట్‌ను సమర్పించేందుకు నవంబర్ 30తో గడువు ముగియనుంది. ఈ నెలాఖరులోపు మీ జీవిత ధృవీకరణ పత్రాన్ని ఖచ్చితంగా సమర్పించండి. మీరు దీన్ని చేయకపోతే, తదుపరి పెన్షన్ రావడం ఆగిపోవచ్చు. కొత్త సిమ్ కార్డు జారీపై కొత్త రూల్స్ డిసెంబర్ 1 నుంచి టెలికాం రంగంలో కొత్త నిబంధనలు అందుబాటులోకి రానున్నాయి. మోసాలను అరికట్టేందుకు కేంద్రం ఈ కొత్త రూల్స్‌ను అందుబాటులోకి తీసుకువస్తోంది. కేవైసీ లేకుండా ఏ దుకాణదారుడు సిమ్ కార్డులను విక్రయించలేడు. అంతేకాకుండా పెద్ద ఎత్తున సిమ్ కార్డులను తీసుకునేందుకు అవకాశం లేదు. నకిలీ సిమ్ కార్డుల వల్ల జరిగే మోసాలను అరికట్టేందుకు వీలుగా డిపార్ట్‌మెంట్ ఈ విధంగా చేసింది. ఎవరైనా ఈ నిబంధనను పాటించకుంటే రూ.10 లక్షల జరిమానాతో పాటు జైలుశిక్ష కూడా పడే అవకాశం ఉంది. బంగారం కొనుగోలు దారులూ క్యూ కట్టండి హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్ క్రెడిట్ కార్డ్‌లో మార్పులు ప్రస్తుతం క్రెడిట్ కార్డ్ వినియోగం బాగా పెరిగింది. అన్ని బ్యాంకులు క్రెడిట్ కార్డులపై వివిధ సౌకర్యాలు కల్పిస్తున్నాయి. మరోవైపు, దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్సీ బ్యాంక్, దాని రిగలియా క్రెడిట్ కార్డ్‌లో అందుబాటులో ఉన్న లాంజ్ యాక్సిస్ ప్రోగ్రామ్‌లో మార్పులు చేసింది. ఈ మార్పు డిసెంబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఇప్పుడు రెగాలియా క్రెడిట్ కార్డ్ హోల్డర్‌లు ఉచిత ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ సౌకర్యం కోసం ప్రతి మూడు నెలలకు రూ. 1 లక్ష క్రెడిట్‌ని ఉపయోగించడం తప్పనిసరి. ఈ వ్యయ ప్రమాణాలను పూర్తి చేసిన తర్వాత మాత్రమే కార్డ్ హోల్డర్ ఈ సదుపాయాన్ని పొందగలుగుతారు. డిసెంబర్ 1 నుంచి బ్యాంకుకు సంబంధించిన మరో మార్పు అమలు చేయనుంది ఆర్బీఐ. బ్యాంకు రుణం తీసుకుంటే వినియోగదారునికి సంబంధించిన ఇంటి పత్రాలు గానీ ఇతర పత్రాలు గ్యారంటీగా తీసుకుంటుంది. రుణం పూర్తిగా చెల్లించిన తర్వాత ఆ పత్రాలను 30 రోజుల్లోపు బ్యాంకు తిరిగి ఇచ్చేయాలి. అలా ఇవ్వని పక్షంలో బ్యాంకులపై ఆర్బీఐ జరిమానా విధిస్తుంది. ఈ జరిమానాను నెలకు రూ.5 వేల చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. పెరిగితే మాత్రం మామూలుగా ఉండదు ఉచిత ఆధార్ అప్‌డేట్ కోసం చివరి తేదీ: ఆధార్ కార్డు ఉచిత అప్‌డేట్ గడువును పొడిగించింది కేంద్రం. మీరు గత 10 సంవత్సరాలలో మీ ఆధార్ వివరాలను అప్‌డేట్ చేయకుంటే,మీరు డిసెంబర్ 14 వరకు దీన్ని ఉచితంగా చేయవచ్చు. ఆధార్ సంబంధిత మోసాలను నిరోధించడానికి 10 ఏళ్ల ఆధార్ ఉన్నవారిని తాజా సమాచారంతో వివరాలను అప్డేట్ చేయాలని యూఐడీయేఐ కోరుతోంది. యూపిఐ ఐడీల డీయాక్టివేట్: నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఔఖఅఎ) గూగుల్ పే, పేటీం, ఫోన్ పే మొదలైన చెల్లింపు యాప్లను, బ్యాంకులను ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం పాటు యాక్టివ్గా లేని యూపిఐ ఐడీల నంబర్లను డీయాక్టివేట్ చేయమని కోరింది. నవంబర్ 7, 2023న యూపిఐ సభ్యులందరికీ ఎన్సీపిఐ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త మార్గదర్శకాల ప్రకారం డిసెంబర్ 1 వరకు యూపీఐ ఐడీలను యాక్టివ్ చేసుకోవాలి. లేకుంటే డీయాక్టివేట్ అవుతాయి.

## సోషల్ మీడియాలో ఖర్చు బారెడు...



తెలంగాణ వీణ, హైదరాబాద్ : వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్.. జనాలకు ఇదొక నిత్య వ్యవహారం. కానీ, రాజకీయ పార్టీలకు, నేతలకు మాత్రం అవసరాన్ని బట్టి వాడకంగా మారింది. ప్రత్యేకించి ఎన్నికల సమయంలో ఇది వాళ్లకు అత్యంత ప్రాధాన్యమిచ్చే అంశం. 2014 నుంచి సోషల్ మీడియా వినియోగం పెరుగుతూ వస్తోంది. 2018లో ఎన్నికల్లో కీలకపాత్ర పోషించింది. తాజాగా కూడా సోషల్ మీడియా ప్రచారం అభ్యర్థుల గెలుపోటముల్లో కీలకంగా మారింది. త్వరగతిన ప్రజలకు చేరాలంటే సోషల్ మీడియాను మించిన వేగవంతమైన వేదిక వాళ్లకు మరొకటి కనిపించడం లేదు మరి. అందుకే.. అన్ని మాధ్యమాల్లో ఈసారి ఎన్నడూ లేనంతంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరానికి ఊపు తెచ్చింది సోషల్ మీడియా. దీంతో అన్ని పార్టీలతోపాటు అభ్యర్థులు కూడా సోషల్ మీడియా కోసం భారీగా ఖర్చు చేశారు. సోషల్ మీడియా ప్రచారంలో నేతల ఊకదంపుడు ఉపన్యాసాలుంటేనే సరిపోదు. జనంలోకి దూసుకెళ్లే స్థాయిలోనే కంటెంట్‌లో దమ్ముండాలి. అయితే ఇక్కడ నేతల డిజిటల్ క్యాంపెయినింగ్‌పైనా ఎన్నికల సంఘం నజర్ ఉంటుంది. అభ్యర్థుల ఖర్చు పరిమితి రూ.40 లక్షలు దాటకూడదని ఎన్నికల సంఘం మార్గదర్శకాలు ఉన్నాయి. కాబట్టి తమ ప్రచార ఖర్చులన్నింటిలోనే సోషల్ మీడియా నిర్వహణ కూడా ఉండేలా చూసుకోవాలి. వ్యక్తిగత ఖాతాల నిర్వహణ.. వాటి కోసం ఎంత మంది పని చేస్తున్నారు.. వాళ్ల జీతభత్యాలు, ఇతర ఖర్చుల వివరాలు.. నేతల ప్రసంగాల్లో ఈసీ కోడ్ ఉల్లంఘనలు ఏమైనా ఉన్నాయా?.. నిశిత పరిశీలన ఉండాలి. అదే.. ఎన్నికల నిబంధనల్లో ఎక్కడా పార్టీల ఖర్చు పరిమితిపై ఆంక్షలు లేవు. దీంతో నేతల పేర్ల ప్రస్తావన తేకుండా.. పార్టీలను గెలిపించాలంటూ ప్రధానంగా సోషల్ మీడియా ప్రచారం ఉవ్వెత్తున సాగింది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి 29 ఏళ్ల లోపు ఓటర్లు 72 లక్షల మంది ఉన్నట్లు ఎన్నికల సంఘం గణాంకాలు చెబుతున్నాయి. దాదాపు 10 లక్షల మంది 18?19 వయసులో(కొత్త ఓటర్లు) ఉన్నవాళ్లు ఉన్నారు. ఇక 30పైబడిన వాళ్లలోనూ సామాజిక మాధ్యమాలలో టైంపాస్ బాపతు ఎక్కువే ఉన్నారు. వీళ్లను ఆకట్టుకునే ప్రయత్నంలో భాగంగానే.. ఇలాంటి పేజీలను పొలిటికల్ పార్టీలు తమ ఆధీనంలోకి తీసుకుని ఉంటాయనేది స్పష్టంగా తెలుస్తోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ అత్యధికంగా రూ.10.7 కోట్లు ఖర్చు చేసింది. ప్రభుత్వ పథకాలు, రామక్క, బలగం సినిమా నటులు, సోషల్ మీడియా మెంటర్లు, యూట్యూబర్లు, మై విలేజ్‌షో, పెయిడ్ ఇంటర్వ్యూలు ఇలా అన్నీ కలిపి వందలాది ప్రకటనలను బీఆర్ఎస్ సోషల్ మీడియా బేస్‌గా డంప్ చేసింది. కేవలం 26 రోజుల్లోనే ఇంత భారీగా ప్రకటనలకు వెచ్చించింది. ఇది విపక్ష కాంగ్రెస్, బీజేపీ కన్నా చాలా ఎక్కువ.ఇక బీఆర్ఎస్‌ను పోటాపోటీగా ఢీకొంటున్న విపక్ష కాంగ్రెస్ కూడా గులాబీ పార్టీ ప్రచారానికి ఏమాత్రం తగ్గకుండా ఖర్చు పెట్టింది. ము ఖ్యంగా సోషల్ మీడియా ప్రచారానికి రూ.91 లక్షలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో ప్రకటనలకు మరో రూ.3 కోట్ల వరకు ఖర్చు చేసింది. మొత్తం 150 ప్రకటనలు రూపొందించింది. ఒక్క ఫేస్‌బుక్ కోసమే కాంగ్రెస్ రూ.92 లక్షలు కేటాయించింది. గూగుల్ ప్రకటలకు కూడా రూ.8 కోట్లు వెచ్చించింది. అయితే ఇదంతా 90 రోజులకు చేసిన ఖర్చు.ఇక తెలంగాణలో బీజేపీ కూడా సోషల్ మీడియా ప్రకటనకు ఖర్చు చేసింది. కానీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌తో పోలిస్తే అది చేసిన ఖర్చు చాలా తక్కువే. సోషల్ మీడియా ప్రకటల కోసం బీజేపీ 90 లక్షల రూపాయల వరకు వెచ్చించింది. ఇక ప్రింట్, ఎలక్ట్రానిక్, గూగుల్ ఆయడ్స్ కోసం కూడా భారీగానే ఖర్చు చేసింది. ఇందుకు సుమారుగా రూ.4 కోట్ల వరకు వెచ్చించినట్లు తెలుస్తోంది.

## పాలేరులో శ్రీ మంతుల పోటీ


తెలంగాణ వీణ, ఖమ్మం : తెలంగాణ ఎన్నికలకు ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. అయితే బిగ్ ఫైట్ అనేక చోట్ల జరుగుతున్నా ప్రతిష్టాత్మకమైన పోరు పాలేరు నియోజకవర్గంలో జరుగుతుంది. ఇక్కడ మిలియనీర్లు పోటీ పడుతుండటమే. కరెన్సీ కట్టలు కట్టలుగా బయట పడుతున్నాయి. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు అభ్యర్థులు శ్రీమంతులే. ఈ ఎన్నికల్లో గెలుపును వారు సీరియస్ గా తీసుకున్నారు. ఇద్దరూ పార్టీలు మారిన వాళ్లే. ఇద్దరూ ఒకే సామాజికవర్గానికి చెందిన వారే. కానీ పోటీ మాత్రం సూపర్. అక్కడ సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కూడా పోటీ చేస్తున్నారు. ఆయన ఎవరి ఓటు చీలుస్తారన్న టెన్షన్ ఇప్పుడు ఇరు పార్టీల నేతలకు పట్టుకుంది. రాష్ట్రమంతటా పాలేరు వైపు చూస్తుంది.పాలేరులో పోటీ మామూలుగా లేదు. బీఆర్ఎస్ అభ్యర్థిగా కందాల ఉపేందర్ రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తర్వాత బీఆర్ఎస్ లోకి మారారు. ఆయన తాను చేసిన అభివృద్ధి చూసి ఓటేయాలని ఓటర్లను కోరుతున్నారు. డబ్బులు ఖర్చు చేయడానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈసారి గెలిస్తే తనకు కేసీఆర్ కేబినెట్ లో స్థానం అని ప్రచారం కూడా ఆయన చేసుకుంటున్నారంటే ఆయన కాన్ఫిడెన్స్ లెవెల్స్ ఏ మేరకు ఉన్నాయో ఇట్టే అర్థం అవుతుంది. రెండోసారి తనను ఆశీర్వదించాలని కోరుతున్నారు. అయితే ఇప్పటి వరకూ ఇక్కడ బీఆర్ఎస్ ఒక్కసారి మాత్రమే గెలిచింది. అదీ 2016 ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు గెలిచారు.పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ కు పటిష్టమైన ఓటు బ్యాంకు ఉంది. ఒకరకంగా చెప్పాలంటే కాంగ్రెస్ అడ్డాగా అని చెప్పాలి. రెడ్డి సామాజికవర్గంతో పాటు షెడ్యూలు కులాలు, తెగలు ఇక్కడ అధికంగా ఉండటంతో కాంగ్రెస్ వైపు జనం అత్యధిక సార్లు మొగ్గు చూపుతూ వస్తున్నారు. అందుకే కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన గెలుపుపై హోప్స్ పెట్టుకున్నారు. పొంగులేటి కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చారు. పొంగులేటి కూడా పిచ్చి పిచ్చిగా ఖర్చు చేస్తున్నారు. ఆయనకు సింబల్ అడ్వాంటేజీగా మారనుంది. ఖమ్మం జిల్లా కావడంతో మరింత అవకాశాలున్నాయన్న అంచనాలు వినపడుతున్నాయి. ఈ నేపథ్యంలో పొంగులేటి ఈసారి శాసనసభలో అడుగు పెట్టాలని తహతహలాడుతున్నారు. కాంగ్రెస్ అగ్రనేతల పర్యటన కూడా పొంగులేటి తనకు కలసి వస్తుందని భావిస్తున్నారు.మరోవైపు డబ్బులతో సంబంధం లేకుండా కేవలం పార్టీ గుర్తుపైనా, వ్యక్తిగత ప్రతిష్టతోనే పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం కూడా ఇక్కడ తలపడుతున్నారు. ఇక్కడ వామపక్ష పార్టీలకు స్ట్రాంగ్ హోల్డ్ ఉంది. 1983,1985,1994 ఎన్నికల్లో ఇక్కడి నుంచి సీపీఎం అభ్యర్థులు ఎంపికయ్యారు. అయితే కాంగ్రెస్ తో జతకట్టాలని తొలుత భావించి సీట్ల సర్దుబాటు కాకపోవడంతో ఒంటరిగా బరిలోకి దిగింది. సీపీఐ మాత్రం కాంగ్రెస్ వెంట ఉంది. మరి సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం ఎవరి ఓట్లను చీలుస్తారన్న దానిపై వారి గెలుపు ఆధారపడి ఉంటుందన్న లెక్కలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద ముగ్గురు అభ్యర్థులు రాష్ట్ర స్థాయిలో పరిచయం ఉన్న నేతలు కావడంతో ఇక్కడ పోరుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. పెద్దయెత్తున బెట్టింగ్‌లు కూడా జరుగుతున్నాయి. మరి గెలుపు ఎవరదిన్నది మాత్రం డిసెంబరు మూడోతేదీ వరకూ వేచి చూడాల్సిందే.ఈ మూడు పార్టీలే కాకుండా, బీఎస్పీ, జనసేనతోపాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా సోషల్ మీడియా ప్రచారం కోసం తమకు ఉన్నంతలో ఖర్చు చేశారు. దీంతో తెలంగాణ ఎన్నికల పుణ్యానా ఈసారి సోషల్ మీడియాకు భారీగా ఆదాయం మాత్రం సమకూరింది. మరి ఏ పార్టీకి లబ్ధి కలుగుతుంది. ఏ పార్టీ నష్టపోతుందో డిసెంబర్ 3న తెలుస్తుంది.

## తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్‌లు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు ఫలితాలు దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్నాయి.. మంగళవారం సాయంత్రం 5 గంటలకే ప్రచారానికి తెరపడిరది.. ఇప్పుడు ప్రలోభాల పర్వం జోరుగా సాగుతున్నట్టు కొన్ని ఘటనలు చూస్తే అర్థమవుతోంది.. గురువారం రోజు పోలింగ్ జరగనుండగా.. డిసెంబర్ 3వ తేదీన ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, ఎన్నికల ఫలితాలపై తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో జోరుగా బెట్టింగ్‌లు కొనసాగుతున్నాయట.. ఏపీలోని ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కోట్ల రూపాయలు పందెం కాస్తున్నారట బెట్టింగ్ రాయుళ్లు.. మరోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందా? తెలంగాణలో కాంగ్రెస్ బోణీ కొడుతుందా? బీజేపీకి వచ్చే స్థానాలు ఎన్ని? ఇలా పందెం కాస్తున్నారట.ఏ సీజన్ అయినా క్యాష్ చేసుకునే బెట్టింగ్ రాయుళ్లు.. ఇప్పుడు తెలంగాణ ఎన్నికలపై పడ్డారు.. బీఆర్ఎస్ హ్యాట్రిక్ కొడుతుందా? కాంగ్రెస్ తెలంగాణ వచ్చిన తర్వాత బోణీ కొడుతుందా? అంటూ భారీగా పందెం కాస్తున్నారట.. మరోవైపు, కామారెడ్డిలో గెలిచేది కేసీఆరా? లేదా రేవంత్ రెడ్డియా? గజ్వేల్‌లో విజయం కేసీఆర్‌ని వరిస్తుందా? ఈటల వైపు జనం మొగ్గుచూపుతారా? కొడంగల్‌లో రేవంత్ పరిస్థితి ఏంటి? నల్గొండలో కోమటి రెడ్డి బ్రదర్స్ విజయం సాధిస్తారా? కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు మెజార్టీ ఎంత ఉండొచ్చు? ఇలా అనేక రకాలుగా బెట్టింగ్‌లు వేస్తున్నారట.. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే విషయంతో పాటు.. టాప్ లీడర్ల గెలుపు, ఓటమిలపై కూడా అభ్యర్థుల వారీగా ఒకటికి మూడు రెట్లు ఇస్తాం.. ఒకటికి రెట్టింపు ఇస్తామంటూ పందెం కాస్తున్నారట బెట్టింగ్ రాయుళ్లు. గురువారం జరగనున్న తెలంగాణ ఎన్నికలపై బెట్టింగ్ దందా జోరుగా సాగుతోంది. ఇప్పటికే రూ. 2,500 కోట్లకు పైగా దాందా సాగినట్లు సమాచారం. గురువారం సాయంత్రం విడుదలయ్యే ఎగ్జిట్ పోల్స్ నుంచి ఫలితాలు వెలువడే డిసెంబర్ 3వ తేదీ వరకు బెట్టింగ్ దందా పది వేల రూపాయలు దాటినా ఆశ్చర్యం లేదనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. నెల క్రితమే ఏపీలోని పలు ప్రాంతాల్లో తెలంగాణ ఎన్నికలపై బెట్టింగులు సాగుతున్నాయని రూ. వెయ్యికోట్ల దందా జరిగినట్లు అప్పట్లో వార్తలు వినిపించాయి. విజయవాడ, విశాఖపట్నం, ఏపీలోని పలు జిల్లాలతో సహాఏపీ, ముంబై, ఢల్లీ, కోల్కతతోపాటు దేశంలోని పలు ఇతర నగరాల నుంచి ఇది జరుగుతున్నట్లు తెలుస్తోంది.

## పోలింగ్ స్టేషన్ అడ్రస్ కావాలంటే.. ఇలా చేయండి

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. నవంబర్ 30న పోలింగ్ జరగనుంది. పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని మేధావులు పిలుపునిచ్చారు. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పౌరులు కూడా సిద్ధమవుతున్నారు. అయితే, ఓటర్లకు ముఖ్య గమనిక. ఓటు వేసే వారు కొన్ని కీలక విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని విషయాల పట్ల అవగాహన ఏర్పరచుకోవాలి. లేదంటే ఇబ్బందులు తప్పవు.ముందుగా ఓటర్లు తెలుసుకోవాల్సిన విషయం ఏంటంటే.. తమ పోలింగ్ స్టేషన్ ఎక్కడ ఉంది? అనేది తెలుసుకోవడం ముఖ్యం. ఎందుకంటే.. తమకు కేటాయించిన పోలింగ్ బూత్ లోనే ఓటర్లు ఓటు వేయాల్సి ఉంటుంది. అందుకే, పోలింగ్ బూత్ ఎక్కడుంది అనేది తెలుసుకోవడం అవసరం. చేతిలో కేవలం ఓటర్ కార్డు ఉంటే సరిపోదు. ఓటర్ కార్డు ఉంది ఇక ఓటు వేసేయొచ్చు అనుకుంటే పొరపాటే అవుతుంది. ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటర్ కార్డు



మాత్రమే ఉంటే సరిపోదు. కచ్చితంగా పోలింగ్ స్టేషన్ కు వెళ్లి ఓటు వేయాల్సి ఉంటుంది. అందుకే మీ పోలింగ్ బూత్ ఏదో తెలుసుకోవాల్సిందే.

## అమెరికా ఆరోపణలపై దర్యాప్తుకు భారత్ ఉన్నతస్థాయి విచారణ కమిటీ




తెలంగాణ వీణ, న్యూ డిల్లీ : అమెరికాలో ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నును హతమార్చేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలపై దర్యాప్తు చేసేందుకు భారత్ ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య వ్యవహారంలో ఇప్పటికే భారత్, కెనడా దేశాల మధ్య ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, అమెరికాలో పన్నుని చంపేందుకు విఫల ప్రయత్నం జరిగిందని బ్రిటిష్ దినపత్రిక అమెరికన్ అధికారులను ఉటంకిస్తూ కథనాన్ని ప్రచురించింది.ఇందులో భారత ప్రమేయం ఉందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే భారత్ స్పందించింది. తాజాగా ఈ వ్యవహారంపై విచారణ కమిటీని వేశారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి అరిందమ్ బాగ్చి తెలిపారు. భారత్`అమెరికా భద్రతా సహకారంపై చర్చ సందర్భంగా వ్యవస్థీకృత నేరస్థులు, గన్ రన్నర్స్, ఉగ్రవాదులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా భారత్ తనవంతుగా అమెరికా పక్షం నుంచి సమాచారాన్ని సేకరించింది, దాన్ని తీవ్రంగా పరిగణిస్తుందన్నారు.ఎందుకంటే మన జాతీయ ప్రయోజనాలను ప్రభావితం చేస్తుందన్నారు. ఖలిస్తానీ ఉగ్రవాది పన్నూను హతమార్చేందుకు పన్నిన కుట్రను అమెరికా భగ్నం చేసిందని బ్రిటిషన్ దినపత్రిక కథనంలో పేర్కొంది. ఈ కుట్రలో భారతదేశం ప్రమేయం ఉందని అమెరికా ఆరోపించడంతో పాటు భారత్‌కు హెచ్చరికలు జారీ చేసింది. అయితే, హత్య ఘటన ఎప్పుడు జరిగిందో మాత్రం పేర్కొనలేదు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితుడిపై న్యూయార్క్ జిల్లా కోర్టులో సీల్డ్ కేసు దాఖలు చేయగా.. ఆ కవరు తెరిచిన తర్వాతే నిందితుడు ఎవరో తేలనుంది.

## హే..రమణ దీక్షితులు మార్పు ఎందుకో



తెలంగాణ వీణ, తిరుమల : తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రమణ దీక్షితులకు మరోసారి కోపం వచ్చింది. టీటీడీ ప్రధాన అధికారి తో పాటు ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఏకంగా ప్రధాని మోదీకి ఫిర్యాదు చేయాలని చూడడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ట్వీట్ చేసిన ఆయన కొద్దిసేపటికే తొలగించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. చర్చనీయాంశంగా మారింది.2019 ఎన్నికలకు ముందు రమణ దీక్షితులు తిరుమలలో ప్రధాన అర్చకుడుగా ఉండేవారు. కానీ అప్పటి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేశారు. పింక్ డైమండ్ చోరీకి గురైందని, కోర్టులో తవ్వకాలు జరిగాయని ఏకంగా మీడియా సమావేశాలు పెట్టి మరి టిడిపి ప్రభుత్వం పై ఆరోపించారు. దీంతో అప్పటి ప్రభుత్వం అర్చక వృత్తి నుంచి రమణ దీక్షితులకు రిటైర్మెంట్ ప్రకటించింది.దీంతో ఆయన జగన్ కు దగ్గరయ్యారు. సొంత మనిషిగా మారిపోయారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మీకు నేను చూసుకుంటాను అన్న రేంజ్ లో జగన్ హామీ ఇచ్చారు. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చి ఐదేళ్లు గడుస్తున్నా రమణ దీక్షితులు ఆశించిన పదవి లభించలేదు. టీటీడీ వర్గాల్లో గౌరవం దక్కడం లేదు. దీంతో తన ఆక్రోశాన్ని జగన్ పై చూపే ప్రయత్నం చేస్తున్నారు.ప్రధాని మోదీ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రమణ దీక్షితులు ఎక్స్ లో ట్వీట్ చేశారు. ‘‘భారత ప్రధానికి శుభోదయం. తిరుమల శ్రీవారి ఆలయ పరిపాలనను హిందూయేతర అధికారి, రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా నాశనం చేస్తోంది. సనాతన ఆచారాలు, టీటీడీ పరిధిలోని పురాతన నిర్మాణాలు వంశం సాగుతోంది. వాటి నుంచి రక్షించి తిరుమలను హిందూ రాష్ట్రంగా అత్యవసరంగా ప్రకటించాలి శ్రీవారి ఆశీస్సులు మీకు ఉంటాయి’’ అంటూ ట్విట్ చేశారు. దీనిపై జగనన్న వారియర్స్ సభ్యులు ప్రతిదాడికి దిగారు. ముందుగా రమణ దీక్షితులు పై వచ్చిన అవినీతి ఆరోపణలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని రీ ట్విట్ చేశారు. కొంతసేపటికి రమణ దీక్షితులు తన తొలగించారు. గతంలో సైతం ఇదే తరహా ట్వీట్లతో రమణ దీక్షితులు ఆగ్రహం వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి.వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత టీటీడీలోని వంశపారంపర్య అర్చకుల శాశ్విత నియామకంపై ప్రభుత్వం ఏకసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. టిటిడి అర్చకులు, భక్తుల విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. అధ్యయనం చేసిన మూడు నెలల్లో నివేదిక సమర్పించాలని కమిటీని ప్రభుత్వం ఆదేశించింది. అయితే కమిటీ నుంచి నివేదిక అందిన ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోవడం లేదు. దీంతో రమణ దీక్షితుల్లో ఒక రకమైన అసహనం వ్యక్తం అవుతోంది. ఎన్నికల ముంగిట ఎమోషనల్ బ్లాక్ మెయిల్ మాదిరిగా సనాతన ధర్మానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని నేరుగా ప్రధాని మోదీకి ఫిర్యాదు చేయాలనుకోవడం విశేషం. దీనిపై వైసీపీ వర్గాల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. రమణ దీక్షితులకు ఎట్టి పరిస్థితుల్లో ఛాన్స్ ఇవ్వొద్దని పార్టీ అధినేత జగన్ కు కోరుతున్నారు.

## ఏపీలోనూ త్వరలోనే ఎన్నికలు
# మార్చిలోనే బిగ్ షో గ్యారంటీ



తెలంగాణ వీణ, విజయవాడ : తెలంగాణలో ప్రచార పర్వం ముగిసిపోయింది. ఖేల్ ఖతమ్.. దుకాణ్ బంద్. మరి.. ఏపీ పరిస్థితేంటి..? అటు నుంచి కూడా ఎన్నికల హీట్ మొదలైపోయింది. ఎన్నికల తేదీలు ఫలానా అంటూ ఊహాగానాలు ఊపందుకోవడంతో పొలిటికల్ పార్టీలకు టెంపరేచర్లు పెరిగిపోతున్నాయి. ఏపీలో సడన్‌గా మారిన ఈ వాతావరణానికి అసలు కారణం మరెవరో కాదు.. స్వయాన ఎలక్షన్ కమిషనే!2019లో అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఏప్రిల్ 11న ఒకే దశలో ఎన్నికలు జరిగాయి. మార్చి 18న నోటిఫికేషన్, ఏప్రిల్ 11న పోలింగ్, మే 23న కౌంటింగ్. ఇలా పోలింగ్‌కి, ఫలితానికి దాదాపు 40 రోజులు గ్యాప్ ఉండడంతో అప్పటి ఉత్కంఠ ఏ రేంజ్‌లో నడిచిందో ఇప్పటికీ గుర్తుంది. మరి, ఈసారి ఏపీలో ఎన్నికల ప్రక్రియ ఎలా ఉండబోతోంది..? ఈ క్లారిటీ ఐతే లేదు గానీ, ఎన్నికల తేదీలపై రూమర్లు మాత్రం ఓ రేంజ్‌లో షురూ అయ్యాయి. ఫిబ్రవరిలో నోటిఫికేషన్, మార్చిలో ఎన్నికలు అంటూ ఒక తేదీ, ఏప్రిల్‌లో నోటిఫికేషన్, మేలోగా ఎన్నికలు అంటూ మరిన్ని డేట్స్ ప్రచారంలో ఉన్నాయి.అప్పుడే ఏపీలో రాష్ట్రవ్యాప్తంగా ఎలక్టోరల్ అబ్జర్వర్లను నియమించింది ఎలక్షన్ కమిషన్. 2024 స్పెషల్ సమ్మరీ రివిజన్ రూపకల్పన తనిఖీ కోసం అయిదుగురు సీనియర్ ఐఏఎస్‌లను అబ్జర్వర్లుగా నియమిస్తూ ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆకస్మిక ఆదేశాలతోనే ఏపీలో ఎన్నికల హడావుడి మొదలైంది.ఉత్తరాంధ్ర జిల్లాలకు జే. శ్యామల రావును, ఏలూరు, కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్, పల్నాడు జిల్లాల కు బి.శ్రీధర్, గోదావరి సెక్టార్‌లో ఎన్.యువరాజ్‌ను, దక్షిణ కోస్తా జిల్లాల్లో పోల భాస్కర్‌ను, సీమ జిల్లాలకు డి.మురళీధర్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అ య్యాయి. ఓటర్ల జాబితా పూర్తయ్యేలోగా వీళ్లంతా వారికి కేటాయించిన జిల్లాల్లో జనవరి 4లోగా మూడుసార్లు ప ర్యటిస్తారు. తొలి పర్యటనలో స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల తో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమవుతారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఫిర్యాదులు, అభ్యంతరాలు తీసుకుంటారు. సాధారణ ప్రజలు కూడా రోల్ అబ్జర్వర్లను కలిసి ఫిర్యాదులు చేసేందుకు అవకాశం కల్పించింది ఎన్నికల సంఘం.ఉత్తరాంధ్ర జిల్లాల ప్రత్యేక పరిశీలకుడిగా నియమితులైన రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జె. శ్యామలరావు ఇప్పటికే డ్యూటీలో దిగేశారు. రెండు రోజులుగా ఆకస్మిక తనిఖీలు షురూ చేశారు. జాబితాలను, సంబం ధిత రికార్డులను పరిశీలిస్తున్నారు. ఓట్ల తొలగింపు విష యంలో జాగ్రత్త వహించాలని, ఓటరు అంగీకారం తీసుకున్న తర్వాత మాత్రమే చర్యలు తీసుకోవాలని సూ చించారు.ఇక, ఏపీలో రాజకీయ పార్టీలు కూడా అంతే స్పీడుగా సమాయత్తమవుతున్నాయి. అధికార పార్టీ వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికే శంఖారావం ఊదేశారు. సామాజిక సాధికార యాత్ర పేరుతో బస్సులో తిరిగేస్తున్నారు అధికార పార్టీ నేతలు. ఫిబ్రవరిలో మేనిఫెస్టో రిలీజ్ చేస్తామని జగన్ ప్రకటించేశారు. రెగ్యులర్ బెయిల్ రావడంతో టీడీపీ అధినేత చంద్రబాబు కూడా డిసెంబర్ మొదటి వారం నుంచి.. రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటారు. లోకేష్ యువగళం యాత్ర కూడా రీస్టార్ట్ అయింది. ఈ ఆదివారాని కల్లా తెలంగాణ ఎన్నికల సందడి ముగిసిపోతుంది గనుక.. బీజేపీ, జనసేన కూడా ఏపీ మీద ప్రత్యేకంగా ఫోకస్ చేసే ఛాన్స్ ఉంది. విపక్షాల పొత్తుపై నెలకొన్న సందేహాలు కూడా తీరిపోతాయ్.ఓటర్ల జాబితా తుదిదశకు చేరుకోవడం, ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడం, రాజకీయ పార్టీలు కాంపైనింగ్‌లో జోరు పెంచడం.. అన్నీ ఒకేసారి జరగడంతో ఏపీలో ఎన్నికల హడావుడి షురూ అయ్యినట్టయింది. మార్చిలోనే ఏపీలో బిగ్ షో గ్యారంటీ అనే క్లారిటీ కూడా వచ్చేస్తోంది.

# టన్నెల్ రెస్క్యూలో హైదరాబాదీలు





తెలంగాణ వీణ, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ఎంతో ఆత్రుతగా ఎదురుచూసిన సంఘటన సంతోషాన్నిచ్చింది. ఉత్తరాఖండ్ సిల్‌క్యారా టెనల్ లో చిక్కుకున్న 41 మంది కార్మికులను సురక్షితంగా బయటపడ్డారు. ఈ రెస్క్యూ టీం వెనకాల హైదరాబాద్ చెందిన సంస్థ ప్రముఖ పాత్ర ఉంది. ఆ వివరాలు ఏంటో ఇప్పుడు చూద్దాం?దేశంలోని కోట్లాదిమంది ప్రార్ధనలను ఆ దేవుడు విన్నట్టున్నాడు. ఉత్తరాఖండ్ సిల్ క్యారా టెన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ సక్సెస్ అయింది. టెన్నెల్ లో చిక్కుకున్న 41 మంది కార్మికులు బయటకు తెచ్చింది రెస్క్యూ టీం. 17 రోజులపాటు నిరంతరంగా జరిగిన ఈ రెస్క్యూ ఆపరేషన్ లో హైదరాబాద్ కు చెందిన ఇంజనీరింగ్ సంస్థ ప్రముఖ పాత్ర పోషించింది. హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి మెటల్ ఇంజనీరింగ్‌లో ప్రొఫెషనల్. ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ లో టెక్నాలజీని అందిపుచ్చుకొని పొట్టి శ్రీరాములు జిల్లా తడ ప్రాంతంలో శ్రీ సిటీలో తన సంస్థ బోరాలెక్స్ ను సక్సెస్ ఫుల్ గా రన్ చేస్తున్నారు. నవంబర్ 25న డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి నుంచి శ్రీనివాస్ రెడ్డికి ఒక ఫోన్ కాల్ వచ్చింది. ఉత్తరాఖండ్ ప్రమాదానికి సంబంధించి రిస్కీ ఆపరేషన్లు మీ సహాయ సహకారాలు కోరుతున్నామని అని చెప్పారు. వెంటనే శ్రీనివాసరెడ్డి స్పందించి తన సిబ్బందిని మాట్లాడు కేవలం మూడు గంటల్లోనే దానికి అవసరమైన టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చారు. ప్లాస్మా టెక్నాలజీ ద్వారా ఈ ఆపరేషన్ చేయాలని నిర్ధారించుకున్న శ్రీనివాస్ రెడ్డి వెంటనే తన టీం ను సిద్ధం చేశారు.నైపుణ్యం కలిగిన టెక్నీషియన్ కావాలని వెతుకుతున్న శ్రీనివాస్ రెడ్డికి ఇద్దరూ టెక్నీషియన్స్ తో పాటు వారికి గైడ్ చేయడానికి మరొక వ్యక్తిని ఎంచుకున్నారు ఆయనే సంతోష్ కుమార్. నాచారం దగ్గరలోని మల్లాపూర్ లో బిల్డింగ్ మిషన్స్ తయారీలో నైపుణ్యం కలిగిన సంతోష్ కుమార్ తో పాటు ఎలక్ట్రిషన్ నాగరాజు, అజయ్ షా ను తన వెంట తీసుకెళ్లారు. అక్కడ జరిగిన రిస్కు ఆపరేషన్ గురించి మాట్లాడుతూ ఆ దేవుడు ఇలాంటి అవకాశం ఇచ్చాడని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్ణయించుకొని ముందుకు పోయామని చెప్పారు.ఇక ఉత్తరాఖండ్ డ్రెస్ కి ఆపరేషన్ గురించి మాట్లాడుతూ ఎలక్ట్రిషన్ నాగరాజు వెల్డింగ్ ఆపరేటర్ అజేషా తమ ఆనందాన్ని పంచుకున్నారు. తమ జీవితంలో ఇలాంటి సంఘటన ఎదురవుతుందని ఎప్పుడూ అనుకోలేదని మా ప్రాణాలు పణంగా పెట్టి అయినా గాని 41 మంది ప్రాణాలు కాపాడడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది అంటున్నారు. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉత్తరాఖం డ్ డ్రెస్ కి ఆపరేషన్ సక్సెస్ అవ్వడంతో దేశ ప్రధానితో పాటు ఎందరో హైదరాబాద్ చెందిన బోరోలెక్స్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.

## జపాన్ సముద్రంలో కుప్పకూలిన
# అమెరికా సైనిక విమానం

**ఇద్దరు మృతి**



తెలంగాణ వీణ, టోక్యో : అమెరికా దేశానికి చెందిన ఓ సైనిక విమానం జపాన్ సముద్రంలో కుప్పకూలింది. యకుషిమా దీవి సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో విమానంలో ఆరుగురు సైనిక సిబ్బంది ఉన్నారు. ఈ ప్రమాదంలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సముద్రంలో స్పృహతప్పి కనిపించిన ఒక వ్యక్తిని జపాన్ కోస్ట్‌గార్డు సిబ్బంది హుటాహుటిన యకుషిమాలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ అతను మృతిచెందాడు. ఎయిర్‌క్రాఫ్ట్‌లోని మిగతా ఐదుగురికి సంబంధించిన సమాచారం తెలియాల్సి ఉంది.కాగా, ప్రమాదం సంగతిని జపాన్ కోస్ట్ గార్డ్ ధ్రువీకరించింది. జపాన్ స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2.47 గంటల సమయంలో సముద్రంలో ఓ విమానం కుప్పకూలినట్లు యకుషిమాకు చెందిన మత్స్యకారులు గుర్తించారు. వెంటనే వారు స్థానిక కోస్ట్‌గార్డ్‌కు సమాచారం అందించారు. తక్షణమే స్పందించిన కోస్ట్ గార్డ్ రెస్క్యూ టీమ్స్ ఘటనా స్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాయి. కాగా, విమానం ఎడమ ఇంజిన్ మండిపోతూ సముద్రంలో పడిపోయిందని స్థానికులు మీడియాకు వెల్లడిరచారు. ఈ ప్రమాదంపై అమెరికా సాయుధ బలగాల నుంచి ఎలాంటి స్పందన రాలేదు.ప్రమాదానికి గురైన ఓస్ప్రే ఎయిర్‌క్రాఫ్ట్ అమెరికా సైన్యానికి చెందిన ప్రత్యేకమైన విమానం. ఇది హెలికాప్టర్‌గా, విమానంగా పనిచేస్తుంది. ఈ ఏడాది ఆగస్టులో కూడా అమెరికా మెరైన్ విభాగానికి చెందిన రెండు ఓస్ప్రే విమానాలు డార్విన్ నుంచి 80 కిలోమీటర్ల దూరంలోని తివి ద్వీపానికి బయల్దేరాయి. వీటిల్లో ఒకటి కూలిపోయింది. ఇప్పటికే ఈ రకం విమానాలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నాయి. 2022లో కూడా ఈ రకం విమానం కూలి ఐదుగురు సైనిక సిబ్బంది చనిపోయారు. అదే ఏడాది నాటో శిక్షణ సమయంలో నార్వేలో మరొకటి కూలిపోయి నలుగురు చనిపోయారు. 2000 సంవత్సరం నుంచి ఇప్పటివరకు దాదాపు 12 విమానాలు కూలిపోయాయి.

# ఎల్టీటీఈ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్ గౌరవించ దగ్గ జాతీయనేత

**డీఎంకే ఎంపీ తమిళచ్చి పొగడ్త..**
**మండిపడ్డ కాంగ్రెస్, బీజేపీ నేతలు**



తెలంగాణ వీణ, చెన్నై : శ్రీలంకకు చెందిన ఎల్టీటీఈ అధినేత వేలుపిళ్లై ప్రభాకరన్‌గౌరవించ దగ్గ జాతీయ నేత అంటూ డీఎంకే లోక్‌సభ సభ్యురాలు తమిళచ్చి తంగపాండ్యన్ చేసిన పొగడ్తలు కాంగ్రెస్, బీజేపీ శ్రేణులకు మంటపుట్టించాయి. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ హత్యకు ప్రధాన కారకుడైన ప్రభాకరన్‌ను ఇలా కీర్తించడం న్యాయమేనా? అంటూ కాంగ్రెస్ నేతలు ఆమెపై విరుచుకుపడుతున్నారు. ఇదే విధంగా బీజేపీ నేతలు కూడా మాజీ ప్రధాని రాజీవ్ హంతకుడిని పొగడటం గర్హనీయమని, ఇకనైనా డీఎంకే కూటమి నుంచి కాంగ్రెస్ వైదొలగటమే మంచిదని వ్యాఖ్యానించారు. ప్రభాకరన్ జయంతి సందర్భంగా సోమవారం తమిళచ్చి తంగపాండ్యన్ ఓ ఆంగ్ల పత్రిక వెబ్‌సైట్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ సందర్భంగా ప్రపంచ స్థాయిలో పేరు పొందిన ఏ నాయకుడిని కలుసుకుని విందారగిస్తారని ఓ విలేకరి తమిళచ్చి తంగపాండ్యన్‌ను ప్రశ్నించారు. వెంటనే ఆమె తడుముకోకుండా గౌరవనీయులైన జాతీయ నాయకుడు వేలుపిళ్లై ప్రభాకరన్‌ను కలుసుకుని ఆయనతో విందారగిస్తానని సమాధానమిచ్చారు. అంతటితో ఆగకుండా ప్రభాకరన్‌ను కలుసుకోవడం సంభవిస్తే ముల్లివాయక్కాల్ (శ్రీలంకలో తమిళ ఈలమ్ చివరి దశ పోరు జరిగిన ప్రాంతం) మారణకాండకు క్షమాపణలు చెబుతానని తమిళచ్చి పేర్కొన్నారు.ఇలా తమిళచ్చి తంగపాండ్యన్ చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలు కాంగ్రెస్ నాయకులకు, బీజేపీ నాయకులకు మంటపుట్టించాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోహన్ కుమారమంగళం, ఎంపీ కార్తీక్ చిదంబరం వేర్వేరు ప్రకటనల్లో తమిళచ్చి తంగపాండ్యన్‌పై ధ్వజమెత్తారు. మోహన్‌కుమార్‌మంగళం జారీ చేసిన ప్రకటనలో మాజీ ప్రధానిని అత్యంత దారుణంగా హతమార్చేందుకు కారణమైన ప్రభాకరన్‌ను జాతీయ నాయకుడంటూ పొగడడం గర్హనీయమని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన ఎంపీ పదవిలో ఉంటూ ఇలా హంతకుడిని నాయకుడిగా కీర్తించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. మాజీ ప్రధాని రాజీవ్‌తోపాటు 17 మంది తమిళులు కూడా హతమైన విషయాన్ని కూడా ఆమె మరచినట్లుందని తెలిపారు. డీపీఐ నేత వన్నియరసు స్పందిస్తూ... ప్రభాకరన్‌కు మద్దతిస్తే హిందుత్వానికి వ్యతిరేకమని అన్నారు. బీజేపీ డిప్యూటీ అధ్యక్షుడు నారాయణన్ తిరుపతి వ్యాఖ్యానిస్తూ ఎంపీ తమిళచ్చి తంగపాండ్యన్ ప్రకటన మేరకు ముల్లివాయక్కాల్ మారణకాండకు డీఎంకే ప్రధాన కారణమని స్పష్టమవుతోందన్నారు. ప్రభాకరన్‌ను జాతీయ నాయకుడిగా కీర్తించడం డీఎంకేకు ఉన్న గర్వాన్నే చాటుతోందని ఆయన విమర్శించారు.

# కోడి కత్తిలో కుట్రలేదు

తెలంగాణ వీణ, విశాఖపట్టణం : ఆంధ్రప్రదేశ్ రాజకీయ సంచలనానికి కేరాఫ్‌గా మారిన కోడికత్తి దాడి కేసులో ఎలాంటి కుట్ర కోణం లేదని ఎన్ఐఏ మరోసారి తేల్చి చెప్పింది. హైకోర్టు సింగిల్ జడ్జి ముందు వాదనలు వినిపించిన ఎన్ఐఏ... ఈ కేసులో శ్రీనివాసరావు తప్ప వేరే వారి పాత్ర లేదని స్పష్టం చేసింది. ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఇద్దరు జడ్జిలతో కూడిన బెంచ్ విచారణ జరపాలని అభిప్రాయపడిరది. కోడికత్తి దాడి కేసులో మరింత లోతైన దర్యాప్తు కావాలని సీఎం జగన్ హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం ముందు ఎన్ఐఏ వాదనలు వినిపించింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఎన్ఐఏ తరుపు న్యాయవాదులు... ఈ కేసులో శ్రీనివాసరావు తప్ప వేరే వ్యక్తి గానీ, పార్టీ ఉన్నట్టు సాక్ష్యాలు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. ఏ విషయాన్ని వదలకుండా క్షుణ్ణంగా దర్యాప్తు చేసినట్టు కోర్టుకు వివరించారు. ఇందులో ఎలాంటి కుట్రకోణం లేదని మరోసారి పునరుద్ఘాటించారు.పరిగణలోకి తీసుకొని జగన్ వేసిన పిటిషన్ కొట్టేయాలని అభ్యర్థించింది ఎన్ఐఏ. గతంలో విజయవాడ ఎన్ఐఏ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై ఉన్న స్టేను కూడా ఎత్తేయాలని కోరింది. డివిజన్ బెంచ్ వద్ద విచారణకు వచ్చేలా రిజిస్ట్రీని ఆదేశించాలని పేర్కొంది. కోడి కత్తి కేసులో ఎలాంటి కుట్ర కోణం లేదని చెబుతున్నప్పటికీ సీఎం జగన్ మాత్రం ఇందులో కుట్ర ఉందంటూ న్యాయపోరాటం చేస్తున్నారు. లోతైనా దర్యాప్తు కోసం ఇప్పటికే ఎన్ఐఏ కోర్టును ఆశ్రయించారు. అక్కడ ఆ పిటిషన్‌ను జులై 25న కోర్టు కొట్టేసింది. దీంతో హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్‌జడ్జి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి... ఎన్ఐఏ కోర్టు ఆదేశాలపై స్టే విధించారు. విచారమ ఎనిమిది వారాల పాటు స్టే విధించారు.



# యానిమల్ రన్ టైమ్‌పై విమర్శలు

వయలెన్స్... వయలెంట్ యాక్షన్ సీక్వెన్సులకు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా అసలు సిసలైన నిర్వచనం ఇస్తారని ప్రేక్షక లోకం బలంగా నమ్ముతోంది. ఆయన దర్శకత్వం వహించిన లేటెస్ట్ సినిమా 'యానిమల్' టీజర్, ట్రైలర్ చూపించిన ఇంపాక్ట్ అటువంటిది. రణబీర్ కపూర్ ఖాతాలో హిందీ హిట్స్ ఉన్నాయి. అయితే... ఆయనకు యాక్షన్ ఇమేజ్ లేదు. అటువంటి హీరోని తీసుకుని భారీ యాక్షన్ సీన్స్ చేయడమే కాదు... టీజర్, ట్రైలర్ ద్వారా కన్విన్స్ చేశారు సందీప్ రెడ్డి వంగా. మరి, సినిమాలో యాక్షన్ ఎలా ఉండబోతోంది?'యానిమల్' ఇంటర్వెల్ బ్లాక్ మైండ్ బ్లోయింగ్ అనేలా వచ్చిందని యూనిట్ క్లోజ్ సర్కిల్స్ చెబుతున్నాయి. ఆ ఒక్క ఎపిసోడ్ 18 నిమిషాలు ఉంటుందని టాక్. ఈ సినిమా మొత్తం మీద యాక్షన్ సన్నివేశాల నిడివి 30 నిమిషాల కంటే ఎక్కువ ఉంటుందని తెలిసింది. 'యానిమల్' రన్ టైమ్ మూడు గంటల 21 నిమిషాలు. అందులో అర గంటకు పైగా యాక్షన్ అంటే... మిగతా సన్నివేశాల నిడివి రెండున్నర గంటలు లేదా రెండు గంటల 45 నిమిషాలు ఉంటుంది. తండ్రి కొడుకుల మధ్య డ్రామాతో పాటు హీరో హీరోయిన్స్ మధ్య సన్నివేశాలు సైతం ఆకట్టుకునేలా వచ్చాయని టాక్. యానిమల్' ట్రైలర్ అంతా ఒక ఎత్తు. చివరలో మెషిన్ గన్ పట్టుకుని శత్రువుల మీద రణబీర్ కపూర్ చేసిన ఫైరింగ్ మరో ఎత్తు. ఆ గన్ గ్రాఫిక్స్ కాదని, ఒరిజినల్ అని సందీప్ రెడ్డి వంగా చెప్పారు. సుమారు నాలుగు నెలల పాటు శ్రమించి దానిని రెడీ చేయించారట. కేవలం ఆ గన్ తయారీకి రూ. 50 లక్షలు ఖర్చు చేశారట. ఆ గన్ త్వరలో హైదరాబాద్ తీసుకొచ్చి కొన్ని థియేటర్లలో ప్రేక్షకుల సందర్శనార్థం ఉంచాలని ప్లాన్ చేస్తున్నారట. మరి, కుదురుతుందో? లేదో? చూడాలి.'యానిమల్' డిసెంబర్ 1న హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఏపీ, తెలంగాణలో ఉదయం ఆరు గంటల నుంచి షోస్ వేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే... ఇంకా అనుమతులు రాలేదు. మల్టీప్లెక్స్ స్క్రీన్లు కొన్నిటిలో ఏడు గంటల నుంచి షోలు వేస్తున్నారు. ఆల్రెడీ అవి అన్నీ హౌస్ ఫుల్స్ అయ్యాయి. అన్నట్టు... సినిమాలో రణబీర్, రష్మిక మధ్య ఫస్ట్ నైట్ సీన్ కూడా ఉందని బాలీవుడ్ టాక్. ఒకవైపు ఫస్ట్ నైట్... మరో వైపు విలన్స్ ఎటాక్... రెండిటినీ బాలన్స్ చేస్తూ సందీప్ రెడ్డి వంగా తీసిన సీన్స్ సినిమాలో హైలైట్ అవుతాయని టాక్. రణబీర్, రష్మిక పెళ్లి తర్వాత ఫస్ట్ నైట్ జరుగుతుండగా... విలన్స్ ఎటాక్ చేస్తారట! ఒకవైపు గాల్లోకి విలన్లను పంపిస్తూ... మరో వైపు రొమాన్స్ చేసిన సన్నివేశాలు బాగా వచ్చాయని ఇన్‌సైడ్ టాక్. సందీప్ రెడ్డి వంగా మేకింగ్ చూసి ప్రేక్షకులు సర్‌ప్రైజ్ అవుతారట. ఇప్పటి వరకు రష్మిక ఇటువంటి సీన్ చేయలేదని ముంబై సినిమా జనాలు అంటున్నారట.




# చిరంజీవిపై మన్సూర్ ఆలీఖాన్ ..తీవ్ర ఆరోపణలు

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిషపై తమిళ నటుడు మన్సూర్ అలీ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన కామెంట్స్ పై పలువురు ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేశారు. త్రిషకు మద్దతుగా 'లియో' దర్శకుడు లోకేష్ కనగరాజ్, మెగాస్టార్ చిరంజీవి, యువ హీరో నితిన్, నటి ఖుష్బూ, హీరోయిన్ మాళవికా మోహనన్ సహా పలువురు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. జాతీయ మహిళా కమిషన్ కూడా సీరియస్ అయ్యింది. తమిళ పోలీసులు ఆయనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. చివరకు మన్సూర్ త్రిషకు క్షమాపణ చెప్పడంతో వివాదం సర్దుమణిగింది.మరోవైపు త్రిషపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో తనపై మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలను మన్సూర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఈ మేరకు ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. తనను వక్రబుద్ధి కలిగిన వ్యక్తి అని విమర్శించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరిది వక్రబుద్ధి? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. చిరంజీవి పార్టీ పెట్టి రూ. 1,000 కోట్లు సంపాదించారని ఆరోపించారు. ప్రజల కోసం పైసా ఖర్చు పెట్టడం లేదని మండిపడ్డారు. ఆయనతో కలిసి నేను కూడా నటించాను. ప్రతి ఏటా పాత హీరోయిన్లు అందరితో కలిసి పార్టీ చేసుకుంటారు. కేవలం ఆడ వారినే ఆ పార్టీకి పిలుస్తారు. దాని గురించి నేనేమీ అనడం లేదు. అది ఆయన వ్యక్తిగత విషయం. కానీ, నా విషయంలో కనీసం ఫోన్ చేసి, మన్సూర్ అలీ ఖాన్ ఏం అయ్యింది? ఇలా ఎందుకు అన్నావ్? అని అడగలేదు. పెద్ద నటుడు ఇలా చేయడం నాకు బాధ అనిపించింది'' చిరంజీవి లాంటి పెద్ద నటుడు ఏం జరిగిందో తెలుసుకోకుండా అడ్డగోలుగా వ్యాఖ్యానించడం బాధ కలిగించిందన్నారు. ఆయన తనకు ఫోన్ చేసి ''మన్సూర్.. ఏం జరిగిందో చెప్పు'' అని అడిగి తెలుసుకుని ఉంటే బాగుండేదన్నారు. ఏం తెలుసుకోకుండా విమర్శించడం ఆవేదన కలిగించిందన్నారు. అటు అభ్యంతరకర వ్యాఖ్యల వివాదానికి ఫుల్ స్టాప్ పడిరదని భావిస్తున్న నేపథ్యంలో మన్సూర్ అలీ ఖాన్ మరో కొత్త వివాదానికి తెర తీశారు. చిరంజీవిపై రూ. 20 కోట్లు, త్రిష, ఖుష్బూపై రూ. 10 కోట్ల చొప్పున పరువు నష్టం దావా వేస్తానని వెల్లడిరచారు. త్రిషతో పాటు చిరంజీవి, ఖుష్బూ మీద కేసు నమోదు చేయనున్నట్లు ప్రకటించారు. పది రోజుల పాటు ప్రజలతో పాటు తన శాంతికి విఘాతం కలిగించారని, వ్యభిచారానికి ప్రేరేపిస్తూ అల్లర్లు సృష్టించాలని ప్లాన్ చేశారని ఆయన ఆరోపించారు. సదరు వ్యక్తులపై క్రిమినల్, సివిల్ దావా వేస్తామన్నారు. తాను మీడియా సమావేశంలో మాట్లాడిరది ఒకటి అయితే, ఎడిట్ చేసి త్రిష గురించి తాను తప్పుగా మాట్లాడినట్లు అసభ్యంగా చిత్రీకరించారని మన్సూర్ ఆరోపించారు. పూర్తి ఆధారాలతో కేసు వేయనున్నట్లు మన్సూర్ అలీ ఖాన్ తెలిపారు. పరువు నష్టం కేసుల ద్వారా వచ్చిన డబ్బును తమిళనాడులో మద్యం తాగి చనిపోయిన వారి కుటుంబాలకు విరాళంగా ఇస్తానని చెప్పారు. ఆయన నిర్ణయంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సర్దుమణిగిన వివాదాన్ని మళ్లీ రెచ్చగొట్టడం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు.



# నేడు సినిగేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి వర్ధంతి

సిరివెన్నెల పూర్తి పేరు చేంబోలు సీతారామ శాస్త్రి. విశాఖ జిల్లా అనకాపల్లిలో1955 మే 20న జన్మించారు . ఆయన తల్లిదండ్రులు డాక్టర్ సి.వి.యోగి, తల్లి సుబ్బలక్ష్మి. కాకినాడలో ఇంటర్మీడియెట్ వరకూ చదువుకున్నా ఆయన , ఆంధ్ర విశ్వ కళాపరిషత్తులో బిఏ పూర్తి చేశారు. ఆయన కొంతకాలంపాటు టెలిఫోన్స్ శాఖలో పని చేశారు. ప్రఖ్యాత దర్శకుడు విశ్వనాధ్ అవకాశం కల్పించడంతో సిరివెన్నెల సినిమాలో పాటలన్నీ రాశారు. సిరివెన్నెల చిత్రం సూపర్ హిట్ కావడంతో సిరివెన్నెల సీతారామశాస్త్రిగా ప్రసిద్ధి గాంచారు.సిరివెన్నెల సినిమాలోని అన్ని పాటలను ఆయనే రాశారు. ప్రతి పాట సూపర్ హిట్టయింది. సిరివెన్నెల సినిమా లోని... విధాత తలపున ప్రభవించినది, చందమామ రావే, ఆది భిక్షువు వాడినేది కోరేదీ, ఈ గాలీ ఈ నేలా...ఇలా ప్రతిపాట అద్భుత సాహితీ గుబాళింపులతో సాహితీ ప్రియుల మనసు దోచాయిస్వయంకృషి, రుద్రవీణ, స్వర్ణకమలం, శృతిలయలు, శివ, క్షణక్షణం, గాయం , గులాబీ, మనీ, శుభలగ్నం, నిన్నే పెళ్లాడతా, సింధూరం, దేవీ పుత్రుడు, చంద్రలేఖ, నువ్వే కావాలి, నువ్వు నాకు నచ్చావు, శుభసంకల్పం, పట్టుదల..ఇలా అనేక సినిమాల్లో ఆయన రాసిన ప్రతిపాటా ఆణిముత్యమే. పండితులను పామరులను ఆకట్టుకున్న అద్భుత కవితామృత గుళికలే. కె. విశ్వనాధ్, వంశీ, క్రాంతి కుమార్, బాలచందర్, జంధ్యాల, రాఘవేంద్రరావు, రామ్ గోపాల్‌వర్మ, సింగీతం శ్రీనివాసరావు, శివనాగేశ్వరరావు, కోదండరామిరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణవంశీ, మణిరత్నం, వి.ఎన్ . ఆదిత్య, రాజమౌళి, పూరీ జగన్నాధ్, త్రివిక్రమ్ శ్రీనివాస్, శ్రీనువైట్ల, గంటి......ఇలా...ఎంతో మంది దిగ్గజ దర్శకులనుంచి, కొత్త దర్శకులదాకా....అందరూ ఆయన పాటల పరిమళాల్ని ప్రజలకు పంచారు.2019లో పద్మశ్రీ పురస్కారంతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. ఇక ఉత్తమ గేయ రచయితగా ఆయన పొందిన పురస్కారాలకు లెక్క లేదు. మొదట్లో భరణి అనే కలం పేరుతో కథలు, కవిత్వ రచనలు చేసిన సీతారామశాస్త్రి....సిరివెన్నెల సినిమా హిట్టుతో ఆ సినిమా పేరే ఇంటిపేరుగా మార్చుకున్నారు.



# 'ఉస్తాద్' మంచు మనోజ్.. సర్ ప్రైజ్ వచ్చేసింది

**కెరియర్ పరంగా లాంగ్ గ్యాప్ తీసుకున్న మంచు మనోజ్ రీసెంట్ గా సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన సంగతి తెలిసిందే**

కెరియర్ పరంగా లాంగ్ గ్యాప్ తీసుకున్న మంచు మనోజ్ రీసెంట్ గా సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. ఈ సెకండ్ ఇన్నింగ్స్ లో సినిమాలతో పాటు ఓటీటీ కోసం హోస్ట్ అవతారం ఎత్తాడు మంచు వారబ్బాయి. ఈటీవీ విన్ ఓటీటీలో ప్రసారం కాబోయే ఓ షో కోసం మనోజ్ హోస్ట్ గా వ్యవహరిస్తున్నట్లు ఆ మధ్య ఓ ప్రోమో రిలీజ్ అయిన విషయం తెలిసిందే. టాలీవుడ్ నిర్మాణ సంస్థ పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ టాక్ షోని నిర్మించనున్నారు. దీనికి 'ర్యాంప్ ఆడిద్దాం' అనే టైటిల్ కూడా అనుకుంటున్నట్లు ఇటీవలే ప్రచారం కూడా జరిగింది. తాజాగా ఈ షో కి సంబంధించి టైటిల్ రివీల్ చేస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. 'ర్యాంప్ ఆడించడానికి అదిరిపోయే సెలబ్రిటీ గేమ్ షో తో రాకింగ్ స్టార్ మంచు మనోజ్ సరికొత్తగా వస్తున్నాడు' అంటూ ఈ పోస్టర్ ని రివీల్ చేశారు. ఇక ఈ టాక్ షోకి 'ఉస్తాద్' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. తాజాగా విడుదలైన ఈ పోస్టర్ లో మంచు మనోజ్ ఓ డిఫరెంట్ మాస్క్ వెనక ఇంటెన్స్ లుక్ తో కనిపించాడు. ఈ పోస్టర్ తో మనోజ్ హోస్ట్ చేయబోయే ఈ టాక్ షోపై మరింత ఆసక్తి పెరిగింది. త్వరలోనే ఈ షోని ఈటీవీ విన్ లో ప్రసారం చేయబోతున్నట్లు మేకర్స్ పేర్కొన్నారు. మంచు మనోజ్ ఈ షో కి సంబంధించిన టైటిల్ ని రివీల్ చేస్తూ ట్విట్టర్ వేదికగా పలు ఆసక్తికర ట్వీట్స్ చేశారు." నా తొలి గేమ్ షో ర్యాంప్-ఆడిద్దాం టైటిల్‌ను వెల్లడించడం నాకు చాలా ఆనందంగా ఉంది, ఫన్, ఎంటర్ టైన్మెంట్ తో స్మాల్ స్క్రీన్ వైల్డ్‌గా మారబోతోంది.



# శ్రీవారి దర్శనం చేసుకున్న నటుడు సాయి ధరమ్ తేజ

హీరో సాయిధరమ్ తేజ్ తిరు మల తిరుపతి దేవస్థానాన్ని సందర్శించారు. కలియుగ దైవం శ్రీ వేంక టేశ్వరు డి దర్శనం చేసుకున్నారు. స్వామి వారి నైవే ద్య విరామ సమయంలో సాయిధ రమ్ తేజ్ స్వామి వారి సేవలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మం డపంలో వేద పండితులు సాయిధర మ్ తేజ్కు వేద ఆశీర్వాదం అందించ గా.. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసా దాలు అందజేశా రు.అనంతరం ఆల య వెలుపలకు వచ్చిన సాయిధ రమ్ తేజ్ మీడియాతో మాట్లాడారు. స్వామి వారికి థాంక్స్ చెప్పుకోవడానికి వచ్చా నని అన్నారు.మా వరుణ్ బాబు పెళ్లి బాగా జరిగిందని,మా తమ్ముడు సినిమా విడుదలైందని,అందుకే స్వామి వారికి కృత జ్ఞతలు చెప్పుకుందామని వచ్చానని,తన నెక్ట్స సిని మా సంక్రాంతి తరవాత ప్రారంభమ వుతుందని.. సంపత్ నంది దర్శకత్వంలో తెరకెక్కుతుందని తేజూ వెల్ల డిరచారు. ఇక అల్లు అర్జున్కు జాతీ య అవార్డు రావడంపై మీ స్పందనేం టని విలేకరులు అడగగా.. చాలా గర్వంగా ఉందని తేజూ సమాధానం ఇచ్చారు. సాయిధరమ్ తేజ్ శ్రీకాళహస్తి వెళ్లారు. ఆలయం వద్ద కు చేరుకున్న సాయిధర మ్ తేజ్కు ఆలయ అధికారు లు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనా నంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వాదం అందించారు. ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అంద జేశారు.



# మహేష్ క్రేజ్కు షాక్ అయిన బాలీవుడ్ స్టార్



సూపర్ స్టార్ మహేష్ బాబుకు కేవలం టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా వివిధ ఇండస్ట్రీలలో కూడా మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే సూపర్ స్టార్ మహేష్ బాబుకు కేవలం టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాకుండా వివిధ ఇండస్ట్రీలలో కూడా మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే. ముఖ్యంగా బాలీవుడ్ ఇండస్ట్రీలోని స్టార్ యాక్టర్స్ కూడా మహేష్ బాబుకు అభిమానులుగా ఉన్నారు. ఇక ఆయనను ఎంతగానో అభిమానించే వారిలో అనిల్ కపూర్ కూడా ఉన్నట్లు ఇటీవల అనిమల్ ఈవెంట్ తో క్లారిటీ వచ్చేసింది. మహేష్ బాబు అంటే ఎంత ఇష్టమో ఆయన మాటల ద్వారానే అర్థమవుతుంది. యానిమాల్ సినిమా ఈవెంట్ కు చాలా మంది మహేష్ బాబు ఫ్యాన్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఇక ఈ వేడుకకు వచ్చిన రెస్పాన్స్ ను చూసి రణబీర్ కపూర్ తో పాటు అనిల్ కపూర్ అలాగే రాజమౌళి కూడా షాక్ అయ్యాడు. వేడుకలో ఆ రెస్పాన్స్ చూసి సోషల్ మీడియాలో కూడా రియాక్ట్ అయ్యారు.

## మధ్య తరగతి ఫ్యామిలీకి చెందిన

# యువకుడిగా హీరో!

ఈ సినిమాకి అర్జున్ రెడ్డి దర్శకుడు సందీప్ వంగ దర్శకత్వం వహించబోతున్న విషయం తెల్సిందే. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం చేస్తున్న సలార్, ప్రాజెక్ట్ కే కల్కి సినిమాల కంటే కూడా ఆయన అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాకి అర్జున్ రెడ్డి దర్శకుడు సందీప్ వంగ దర్శకత్వం వహించబోతున్న విషయం తెల్సిందే. సందీప్ వంగ ప్రస్తుతం యానిమల్ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే పనిలో ఉన్నాడు. యానిమల్ సినిమా ప్రమోషన్ లో భాగంగా ప్రభాస్ తో తాను చేయబోతున్న స్పిరిట్ సినిమాకు సంబంధించిన విషయాలను మీడియాతో సందీప్ వంగ పంచుకున్నాడు. ఇప్పటికే కథ రెడీ అయిందని, వచ్చే ఏడాది ప్రీ ప్రొడక్షన్ వర్క్‌ని మొదలు పెట్టబోతున్నట్లుగా దర్శకుడు సందీప్ వంగ ప్రకటించాడు.



## మూడో టీ20లో భారత్ ఓటమికి కారణం తెలిసింది..
# కొంప ముంచింది ఇషాన్ కిషనే!

**ఇషాన్ తప్పిదంతో ఆసీస్ చేతుల్లోకి మ్యాచ్**
**వేడ్‌ను స్టంప్ అవుట్ చేసే క్రమంలో వికెట్ల కన్నా ముందుకు**
**ఐసీసీ నిబంధనల ప్రకారం నోబాల్ ప్రకటించిన అంపైర్**
**ఫ్రీహిట్‌లో సిక్స్ కొట్టి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేసిన వేడ్**

ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా గత రాత్రి గువాహటిలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలైంది. 222 పరుగుల భారీ స్కోరు సాధించి ఒక దశలో గెలుపు బాటలో ఉన్న టీమిండియా ఎందుకు ఓడిందన్న దానిపై సమాధానం దొరికింది. వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ చేసిన చిన్న తప్పిదమే భారత్ కొంప ముంచింది. ఆఖరి బంతి వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా గెలుపునకు చివరి 9 బంతుల్లో 33 పరుగులు అవసరం కావడం భారత్ గెలుపు తథ్యమనే అనుకున్నారంతా. అక్షర్ పటేల్ వేసిన 19వ ఓవర్ నాలుగో బంతిని మాథ్యూ వేడ్ ముందుకొచ్చి ఆడే ప్రయత్నం చేశాడు. బంతి మిస్సై ఇషాన్ కిషన్ చేతిలో పడడం, ఆ వెంటనే స్టంపింగ్ చేయడం చకచకా జరిగిపోయాయి. అయితే, రీప్లేలో అది నాటౌట్‌గా తేలింది. అక్కడి వరకు బాగానే ఉన్నా ఆ తర్వాతే భారత్ కొంప మునిగే పని జరిగింది. బంతిని అందుకునే క్రమంలో ఇషాన్ గ్లోవ్స్ స్టంప్స్ కన్నా ముందుకు రావడంతో అంపైర్ ఆ బంతిని నోబాల్‌గా ప్రకటించి ఫ్రీ హిట్ ఇచ్చాడు. ఐసీసీ నిబంధనల ప్రకారం బౌలర్ బంతి వేసిన తర్వాత వికెట్ల వెనకాలే ఉండాలి. కానీ, ఇషాన్ గ్లోవ్స్ స్టంప్స్ కన్నా ముందుకు రావడంతో అది నోబాల్ అయింది. ఫ్రీహిట్ బంతికి వేడ్ రెచ్చిపోయాడు. ఫ్రీహిట్‌ను సద్వినియోగం చేసుకుంటూ సిక్స్ కొట్టడంతో మ్యాచ్ ఒక్కసారిగా పర్యాటక జట్టు చేతిలోకి వెళ్లి భారత్ ఓటమి ఖాయమైంది. అలాగే, అదే ఓవర్ చివరి బంతికి బైస్ రూపంలో మరో నాలుగు పరుగులు రావడంతో ఆస్ట్రేలియా శిబిరంలో సంబరాలు చేసుకున్నారు. చివరి ఓవర్లో ఆసీస్ విజయానికి 21 పరుగులు అవసరం కాగా జోరుమీదున్న మ్యాక్స్‌వెల్ అలవోకగా బాదేసి జట్టుకు విజయాన్ని అందించిపెట్టాడు. అయితే, మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండడంతో సిరీస్‌పై భారత్ ఆశలు సజీవంగా ఉన్నాయి.




## విరాట్ కోహ్లీ, బ్రాడ్‌మాన్ రికార్డును సమం చేసిన కేన్ విలియమ్సన్

**టెస్టు కెరీర్‌లో 29వ సెంచరీని సాధించిన కివీస్ స్టార్ బ్యాట్స్‌మెన్**
**రికార్డు సెంచరీతో టెస్ట్ ఫార్మాట్‌లో కోహ్లీ, బ్రాడ్‌మాన్ సరసన నిలిచిన విలియమ్సన్**
**బంగ్లాదేశ్‌పై మొదటి టెస్టులో ఘనత సాధించిన కేన్**

అద్భుతమైన ఫామ్‌లో ఉన్న న్యూజిలాండ్ స్టార్ బ్యాట్స్‌మెన్ కేన్ విలియమ్సన్ కీలకమైన మైలురాయిని చేరుకున్నాడు. టెస్టు కెరీర్‌లో 29వ సెంచరీని పూర్తి చేసి ఆల్‌టైమ్ గ్రేట్, ఆసీస్ దిగ్గజం బ్రాడ్‌మన్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లీ రికార్డును సమం చేశాడు. సిల్హెట్ వేదికగా జరుగుతున్న బంగ్లాదేశ్ వర్సెస్ న్యూజిలాండ్ తొలి టెస్టు మ్యాచ్‌లో విలియమ్సన్ 205 బంతుల్లో 104 పరుగులు కొట్టి ఔటయ్యాడు. 95వ టెస్టు మ్యాచ్‌లో విలియమ్సన్ ఈ రికార్డును సొంతం చేసుకున్నాడు. విలియమ్సన్ 95వ టెస్టు మ్యాచ్‌లో ఈ ఘనతను సాధించాడు. విరాట్ కోహ్లీ( 111 మ్యాచ్‌లు) కంటే 16 మ్యాచ్‌లు ముందుగానే ఈ రికార్డును అందుకోవడం విశేషం. కాగా అంతర్జాతీయ క్రికెట్ కెరియర్‌లో కేన్‌కు ఇది 42వ సెంచరీ కావడం గమనార్హం. మరోవైపు న్యూజిలాండ్ తరపున వరుసగా నాలుగు సెంచరీలు నమోదు చేసిన తొలి ఆటగాడిగా కేన్ విలియమ్సన్ రికార్డు సృష్టించాడు. బంగ్లాదేశ్ కంటే ముందు  ఈ ఏడాదే జరిగిన ఇంగ్లండ్, శ్రీలంక సిరీస్‌లలోనూ వరుస సెంచరీలు బాదాడు. దీంతో 2010లో టెస్టు క్రికెట్ ఫార్మాట్‌లో అరంగేట్రం చేసిన విలియమ్సన్ స్వల్పకాలంలోనే 29 సెంచరీలు అందుకున్నాడు. ఇదిలావుంచితే మొదటి టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 310 పరుగులకు ఆలౌట్ అయ్యింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 8 వికెట్లు నష్టపోయి 266 పరుగులు చేసింది.



## సౌతాఫ్రికాతో వైట్‌బాల్ సిరీస్.. విరాట్ కోహ్లీ దూరం



**డిసెంబరు 10 నుంచి టీమిండియా సౌతాఫ్రికా టూర్ ప్రారంభం**
**మూడు వన్డేలు, మూడు టీ20, రెండు టెస్టులు ఆడనున్న భారత జట్టు**
**వన్డేలు, టీ20లకు కోహ్లీ దూరం**
**బ్రేక్ తీసుకున్నట్టు చెబుతూ బీసీసీఐకి సమాచారం**

ఇటీవల ముగిసిన ప్రపంచప్‌లో బ్యాట్‌తో వీరవిహారం చేసిన టీమిండియా మాజీ సారథి విరాట్ కోహ్లీ సౌతాఫ్రికాతో వైట్‌బాల్ సిరీస్‌కు దూరం కానున్నాడు. సిరీస్ నుంచి తాను బ్రేక్ తీసుకోవాలని నిర్ణయించుకున్నట్టు చెబుతూ బీసీసీఐకి తెలియజేశాడు. డిసెంబరు 10 నుంచి భారత్–సౌతాఫ్రికా మధ్య వన్డే, టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా మూడు టీ20, మూడు వన్డేలు ఆడనుంది. ఆ తర్వాత రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కూడా జరుగుతుంది. వైట్‌బాల్ సిరీస్ నుంచి బ్రేక్ కోరిన కోహ్లీ, టెస్టు సిరీస్‌కు మాత్రం అందుబాటులో ఉంటాడని సమాచారం. అజిత్ అగార్కర్ సారథ్యంలోని సెలక్షన్ కమిటీ త్వరలోనే సౌతాఫ్రికాలో పర్యటించే బారత జట్టును ఎంపిక చేయనుంది. గత కొంతకాలంగా నాన్‌స్టాప్‌గా క్రికెట్ ఆడుతున్న కోహ్లీ ప్రస్తుతం లండన్‌లో ఉన్నాడు. ప్రపంచకప్‌కు ముందు కూడా కోహ్లీ ఒకసారి క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకున్నాడు. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ కూడా రెస్ట్ తీసుకుని ఆస్ట్రేలియాతో స్వదేశంలో జరిగిన తొలి రెండు వన్డేలకు దూరంగా ఉన్నాడు. ప్రస్తుతం యూకేలో ఉన్న కెప్టెన్ రోహిత్‌శర్మ వైట్‌బాల్ సిరీస్‌కు అందుబాటులో ఉండే అవకాశం ఉంది.

## మా దగ్గర స్టేడియాలే సరిగా లేవు..
## అయినా చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమిస్తాం

**ఐస్‌ల్యాండ్ క్రికెట్ లేఖ వైరల్**
**2025 చాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమివ్వనున్న పాక్**
**భారత్ వెళ్లే అవకాశం లేకపోవడంతో దుబాయ్‌కి మార్చే అవకాశం**
**ఐసీసీ చైర్మన్ స్పందన కోసం వేచి చూస్తున్నామన్న ఐస్‌ల్యాండ్ క్రికెట్**

చాంపియన్స్ ట్రోఫీ 2025కు పాకిస్థాన్ ఆతిథ్యమివ్వాల్సి ఉంది. అయితే, భారత్–పాక్ మధ్య నెలకొన్న రాజకీయ పరమైన ఉద్రిక్తతల నేపథ్యంలో టీమిండియా పాక్‌లో పర్యటించే అవకాశం దాదాపు లేనట్టే. ఈ నేపథ్యంలో టోర్నీని దుబాయ్ తరలిస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై ఐస్‌ల్యాండ్ క్రికెట్ స్పందించింది. నవ్వు తెప్పించేలా ఐసీసీకి లేఖ రాసింది. తమ వద్ద సవాలు చేసే వాతావరణ పరిస్థితులు.. ప్రామాణిక స్టేడియాలు లేనప్పటికీ తాజా ఊహాగానాల నేపథ్యంలో ఆతిథ్య హక్కులు కోరుతున్నట్టు అందులో పేర్కొంది. తాము మడమ తిప్పే వ్యక్తులం కాదని, చాంపియన్స్ ట్రోఫీ 2025కు ఈ రోజు బిడ్ దాఖలు చేసినట్టు పేర్కొంది. దీనిపై ఐసీసీ చైర్మన్ గ్రెగ్ బార్క్లే ఏం చెబుతారో వినడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు పేర్కొంది. ఐస్‌లాండ్ క్రికెట్ ఇటీవల పాకిస్థాన్ మాజీ కెప్టెన్ బాబర్ ఆజంను లక్ష్యంగా చేసుకుంది. ప్రపంచకప్‌లో దారుణ పరాభవం తర్వాత బాబర్ తన కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ టోర్నీలో బాబర్ 9 మ్యాచుల్లో 40 కంటే తక్కువ సగటుతో 320 పరుగులు మాత్రమే చేశాడు. 'కరోనా మహమ్మారి తర్వాత సాధారణ స్థితికి తిరిగి రానిది ఏది?' అన్న సోషల్ మీడియా పోస్టుకు ఐస్‌లాండ్ క్రికెట్ బదులిస్తూ.. 'బాబర్ బ్యాటింగ్ సగటు' అని సమాధానమివ్వడం వైరల్ అయింది. ఇప్పుడు చాంపియన్స్ ట్రోఫీ 2025 ఆతిథ్య హక్కుల కోసం మరోమారు నవ్వుతెప్పించేలా ఐసీసీకి లేఖ రాసింది.



## టీమిండియా మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు బీసీసీఐ ఆఫర్!

**కాంట్రాక్ట్ పొడిగింపునకు బీసీసీఐ మరోసారి సంప్రదించినట్టుగా రిపోర్టులు**
**ప్రస్తుతానికి ద్రావిడ్ నుంచి స్పందన రాలేదని సమాచారం**
**ద్రావిడ్ సుముఖత వ్యక్తం చేయకపోతే వీవీఎస్ లక్ష్మణ్‌కే అవకాశం!**

టీమిండియా ప్రధాన కోచ్‌గా రాహుల్ ద్రావిడ్ పదవీకాలం వరల్డ్ కప్ 2023తో ముగిసిపోవడంతో తదుపరి ఈ బాధ్యతలు చేపట్టబోయేది ఎవరనేది ఆసక్తికరంగా మారింది. పొడిగింపునకు ద్రావిడ్ సుముఖంగా లేకపోవడంతో కొత్త కోచ్‌ను తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోందంటూ ఊహాగానాలు వెలువడ్డాయి. అయితే తాజాగా మరోసారి ద్రావిడ్‌ను బీసీసీఐ సంప్రదించినట్టు తెలుస్తోంది. కోచ్ కాంట్రాక్ట్ పొడిగింపు ఆఫర్‌ను ఇచ్చినట్టు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. అయితే ద్రావిడ్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదని రిపోర్టులు పేర్కొంటున్నాయి.జట్టు కోసం ద్రావిడ్ ఏర్పాటు చేసిన విధానాన్ని కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే తాజాగా మరోసారి సంప్రదించినట్టు 'ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫో' రిపోర్ట్ పేర్కొంది. అయితే ద్రావిడ్ ఇంకా స్పందించలేదని తెలిపింది. ఒకవేళ ద్రావిడ్ నుంచి సానుకూల స్పందన లేకుంటే ప్రస్తుతం ఎన్‌సీఏ (నేషనల్ క్రికెట్ అకాడమీ) చీఫ్‌గా ఉన్న వీవీఎస్ లక్ష్మణ్‌కు కోచ్ బాధ్యతలు అప్పగించనున్నట్టు తెలుస్తోంది. ఈ మేరకు ఇద్దరి కోసం బీసీసీఐ కాంట్రాక్ట్ పత్రాలను సిద్ధం చేసిందని మరొక రిపోర్ట్ పేర్కొంది. కాగా ఆస్ట్రేలియాపై 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు వీవీఎస్ లక్ష్మణ్ టీమిండియాతో ఉన్నాడు. కాంట్రాక్ట్ పొడిగింపునకు రాహుల్ ద్రావిడ్ అంగీకరించకపోతే లక్ష్మణ్ ప్రధాన పోటీదారుగా ఉంటాడు.



## సౌతాఫ్రికాతో టీ20లు, వన్డేలకు కోహ్లీ దూరం..
## రోహిత్ విషయంలో ఇంకా రాని క్లారిటీ!

**డిసెంబర్ 10 నుంచి ఇండియా - సౌతాఫ్రికా సిరీస్**
**ప్రస్తుతం యూకేలో హాలిడే ట్రిప్‌లో ఉన్న కోహ్లీ, రోహిత్**
**టీ20, వన్డేలకు దూరమయ్యే అవకాశం**

వన్డే ప్రపంచకప్ 2023 ముగిసిన తర్వాత టీమిండియా సరికొత్తగా తన ప్రయాణాన్ని మొదలు పెట్టింది. ప్రస్తుతం ఆస్ట్రేలియాతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ జరుగుతోంది. సూర్యకుమార్ యాదవ్ భారత జట్టుకు నాయకత్వం వహిస్తున్నాడు. మరోవైపు డిసెంబర్ 10 నుంచి సౌతాఫ్రికాతో ఇండియా తలపడబోతోంది. అయితే, ప్రొటీస్ తో జరిగే ఈ సిరీస్ లో టీ20లు, వన్డేలకు స్టార్ బ్యాట్స్ మెన్ విరాట్ కోహ్లీ దూరమవుతున్నాడని తెలుస్తోంది. టెస్ట్ సిరీస్ కు మాత్రమే కోహ్లీ అందుబాటులోకి వస్తారని ఎన్డీటీవీ ఓ కథనంలో తెలిపింది. టీ20లకు కోహ్లీ దూరం కావడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదని, వన్డేలకు దూరం కావడం మాత్రం ఆశ్చర్యాన్ని కలిగిస్తోందని వ్యాఖ్యానించింది. మరోవైపు, కెప్టెన్ రోహిత్ శర్మ ఈ సిరీస్ లో ఆడతాడా? లేదా? అనే విషయంలో మాత్రం ఇంకా క్లారిటీ రాలేదు. అయితే, టెస్ట్ సిరీస్ లో రోహిత్ ఆడతాడని భావిస్తున్నారు. ప్రస్తుతం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ యూకేలో హాలిడే ట్రిప్ లో ఉన్నట్టు సమాచారం.



# తెలంగాణ పాలిటిక్స్ 2023



## నకిలీ ఓట్లపై మంత్రుల పిర్యాదు

తెలంగాణ వీణ, అమరావతి ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాని వైసీపీ మంత్రులు జోగి రమేష్,మెరువ నాగార్జున, ఎమ్మెల్సి అప్పి రెడ్డి,ఎమ్మెల్యే మల్లాది విష్ణుబుధవారం కలిసారు. నకిలీ ఓట్లు, పలుచోట్ల ఓట్ల తొలగింపు ఏపీ తెలంగాణలో ఓట్లు కలిగి ఉండటంపై ఫిర్యాదు చేసారు. తరువాత మంత్రి మెరుగ నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో ఒక వ్యక్తికి ఒకే ఓటు ఉండాలని చెప్పారు. ఏపీ,తెలంగాణలో రెండు చోట్ల 16 లక్షలు ఓట్లు ఉన్నాయి.వాటిని ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసాము. తెలంగాణ ఎన్నికల అయి పోయిన వెంటనే అక్కడ ఓటు క్యాన్సిల్ చేసుకొని ఆంధ్రప్రదేశ్లో నమోదు చేసుకోవాలని చూస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనం కోసం ఒకే చోట ఒకే ఓటు ఉండాలి. వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యం కాపాడుతుంది. విలువలేని పత్రికలు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పూర్తి ఆధారాలతో ఎలక్షన్ కమిషనర్ ఇచ్చాము. చనిపోయిన, విదేశాలలో ఉన్న వారికి ఇక్కడ ఓట్లు ఉన్నాయి. రాష్టంలో చావలేక ఉద్యోగస్తులని చంద్రబాబు అడ్డుపెట్టుకుంటారని అన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ఇంపార్టెంట్. ఒక వ్యక్తికి ఒకే చోట ఓటు ఉండాలి.చాలా చోట్ల రెండు మూడు ఓట్లు అనేక ప్రాంతాలలో ఉన్నాయి. దాని మీద ఫిర్యాదు చేసాము. తెలంగాణలో ఓటు వేసి మళ్ళీ ఆంధ్రప్రదేశ్ లో ఓటు వేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారు. వాళ్ళ మీద చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసాము. లక్షలు ఓట్లు ఇక్కడ నమోదు చేయాలనీ టీడీపీ,జనసేన పార్టీలు చూస్తున్నాయి. లక్షలు ఓట్లు తొలగించారు,లేదా చేర్చారు అని కొన్ని మీడియా సంస్థలు అబద్దాలు రాస్తున్నారు. టీడీపీ ఓడిపోతుంది తెలిసి ముందుగానే ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు.

## కాంగ్రెస్ .... ఆశలు ఫలించేనా

తెలంగాణ వీణ, హైదరాబాద్ : లంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఈసారి హై హోప్స్ పెట్టుకుంది. మూడు నెలల క్రితం వరకూ కొంత స్తబ్దుగా ఉన్న పార్టీ ఒక్కసారిగా ముందుకు వచ్చింది. పోటీ బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్యనే కొనసాగేలా గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంది తెలంగాణ అభ్యర్థుల ఎంపిక నుంచి ప్రచారం వరకూ ఆచితూచి అడుగులు వేసింది. అసంతృప్తులు అక్కడక్కడా కనిపించినా.. కీలక నేతలు బయటకు వెళ్లిపోయినా టిక్కెట్లను కొంత ఆలస్యంగానే ఖరారు చేసింది. విడతల వారీగా టిక్కెట్ల జాబితాను విడుదల చేసి జనంలోకి వెళ్లేలా ప్లాన్ చేసుకుంది. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు కూడా టిక్కెట్లు ఇస్తూ ఆర్థికంగా, సామాజికపరంగా బలమైన నేతలను గుర్తించి టిక్కెట్లను కేటాయించింది.టిక్కెట్ల కేటాయింపులో అలకలు.. అసంతృప్తులు పార్టీలో కొంత సహజమే అయినప్పటికీ అవి పెద్దగా ఈసారి ప్రభావం చూపలేదు. అధికార పార్టీపై ఉన్న అసంతృప్తిని సొమ్ము చేసుకునేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించింది. వామపక్ష పార్టీలతో పొత్తులు జరిపినా ఒక్క సీపీఐతో మాత్రమే అలయన్స్ కుదుర్చుకుంది. కోదండరామ్ నేతృత్వం వహిస్తున్న తెలంగాణ జనసమితి పార్టీ మద్దతును కూడ గట్టింది. ఇందులో ఒకరకంగా విజయం సాధించినట్లే. పార్టీ నుంచి వెళ్లిపోయిన నేతలు తిరిగి రావడానికి ముఖ్యమైన నేతలు కృషి చేశారు. నేతల్లో ఐక్యత స్పష్టంగా కనిపించింది. కొట్లాటలు లేవు. గొడవలు లేవు. ఘర్షణలు లేకుండా ప్రమాదకరమైన పరిస్థితిని సులువుగా అధిగమించింది.తొలుత ఆరు గ్యారంటీలను ప్రకటించి జనంలోకి తీసుకెళ్లింది. సోనియా, రాహుల్, ప్రియాంక, మల్లికార్జున వంటి నేతల సమక్షంలో ఆరు గ్యారంటీలను విడుదల చేసింది. ఇక తర్వాత మ్యానిఫేస్టోను విడుదల చేసింది. 64 అంశాలతో రూపొందించిన మ్యానిఫేస్టో కూడా ప్రజల్లోకి బలంగా వెళ్లేలా చర్యలు తీసుకుంది. అన్ని సామాజికవర్గాలకు అండగా ఉంటామని అభయ హస్తం పేరిట ప్రామిస్ చేశారు. అధికారంలోకి రాగానే మాట నిలబెట్టుకుంటామని, అన్ని అమలు చేస్తామని నేతలు పదే పదే చెప్పారు. ప్రధానంగా మహిళలు, యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగులను ప్రసన్నం చేసుకునేలా మ్యానిఫేస్టో రూపొందించి వాతావరణాన్ని తమకు అనుకూలంగా మలచుకుందిమరోవైపు అగ్రనేతల ప్రచారం దీనికి ప్లస్ అయింది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు వివిధ నియోజకవర్గాల్లో రోడ్ షోలు, కార్నర్ మీటింగ్, సాధారణ వ్యక్తులతో సమావేశాలు వంటి వాటితో ప్రజలకు తాము దగ్గరగా ఉన్నామని హస్తం పార్టీ చెప్పగలగింది. రాహుల్ ప్రధానంగా ప్రియాంక, రాహుల్ పర్యటనలతో కొంత ఊపు వచ్చినట్లయింది. వీరితో పాటు మల్లికార్జున ఖర్గే కూడా కొన్ని నియోజకవర్గాల్లో పర్యటించారు. రాహుల్ గాంధీ 26, ప్రియాంక గాంధీ 25, మల్లికార్జున ఖర్గే 10 సభల్లో పాల్గొన్నారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చి ప్రచారాన్ని నిర్వహించారు. చివరిగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తన వీడియో ద్వారా తెలంగాణ ప్రజలకు సందేశం విడుదల చేశారు. ఇక తీర్పు చెప్పాల్సింది ప్రజలదే.

# పీక్స్‌కు చేరిన ప్రలోభాలు



తెలంగాణ వీణ, హైదరాబాద్ : ఓటును నోటుతో కొనే పర్వం పతాకస్థాయిలో చేరుతోంది. నడి బజారులో ఓటనే వజ్రాయుధాన్ని చిల్లర పైసలకు కొనే సామదాన దండోపాయం భీకరంగా సాగుతోంది. నోట్ల కట్టలతో ఐదేళ్ల ప్రజల భవిష్యత్తును తాకట్టుపెట్టే బేరం రంజుగా జరుగుతోంది. ఏ ఒక్క ఓటునూ వదులుకోవడానికి సిద్దంగాలేని అభ్యర్థులు ధనాన్ని వెదజల్లేందుకు వెనకాడ్డం లేదు. పోటాపోటీ రాజకీయంలో ప్రతీ ఓటు కీలకమైనదని భావిస్తున్న అభ్యర్థులు.. ఏ చిన్న అవకాశాన్నీ మిస్ చేసుకోవడానికి రెడీగా లేరు. వచ్చే ఐదేళ్ల కాలానికి కీలకమైన ఈ రెండు రోజుల్లో ప్రతీ క్షణాన్ని ఎంతో విలువైనదిగా లెక్కకడుతూ ఓటుకు నోటు చొప్పునా కొనేస్తున్నారు. అలా ప్రచారపర్వం ముగిసిందో లేదో నోట్ల సంచులు, ఓటర్ల జాబితాను వెంటబెట్టుకుని ఇల్లిళ్లు తిరగడం మొదలుపెట్టారు.కుల సంఘాలు, మహిళా సంఘాలను ఆకట్టుకునేందుకు అన్ని మార్గాలనూ అన్వేషిస్తున్నారు. డబ్బు, మద్యం, మాంసం, బంగారం ఇలా వారు ఏది కోరితే వాటిని ఇచ్చేందుకు డబ్బులు వెదజల్లుతున్నారు. గంపగుత్తగా ఓట్లు వేయించుకునేలా కుల సంఘాలపై కాసుల వల కురిపిస్తున్నారు. ఓటర్ల సంఖ్యను బట్టి సింగిల్ పేమెంట్ తో సెటిల్మెంట్ చేసుకునేందుకు సై అంటే సై అంటున్నారు. పంపకాల సమయంలో పోలీసులు, ఇతర ఎన్నికల పర్యవేక్షణ అధికారులకు చిక్కకుండా ఉండేందకు పకబ్బందీ ఏర్పాట్లు సెట్ చేసుకుంటున్నాయి.మేడ్చల్ జిల్లా చెంగిచర్ల క్రాస్ రోడ్ దగ్గర ఓ కారులో పెద్ద ఎత్తున డబ్బు సంచులు లభ్యమయ్యాయి. బీఆర్ఎస్ నేతలు.. కారులో డబ్బులు తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో.. కాంగ్రెస్ నాయకులు కారును అడ్డగించారు. కారులో 5 వందలు, 2 వందల నోట్ల కట్టలు ఉన్న బ్యాగులు గుర్తించారు. కారులో ఉన్న వ్యక్తి గురించి ఆరా తీయగా.. సీఐ అంజిత్ రావు పేరుతో ఉన్న ఐడీ కార్డు లభ్యమైంది. పోలీసు అయ్యి ఉండి బీఆర్ఎస్ తరపున డబ్బులు పంచుతున్నారన్న కోపంతో.. సీఐ అంజిత్‌రావుపై దాడి చేశారు కాంగ్రెస్ నేతలు. వెంటనే సమాచారం తెలుసుకుని అక్కడికి చేరుకున్న ఎన్నికల అధికారులు.. డబ్బును, కారును స్వాధీనం చేసుకున్నారు. అంజిత్‌రావు వరంగల్ అర్బన్ సీఐగా చెబుతున్నారు. దొరికిన డబ్బు మంత్రి మల్లారెడ్డికి చెందినదిగా ఆరోపిస్తున్నారు కాంగ్రెస్ నేతలు.అన్ని చోట్లా 144 సెక్షన్ అమల్లో ఉన్నా.. నేతలు, పార్టీల కార్యకర్తలు క్యాష్ కొట్టు.. ఓటు పట్టు అన్నట్టుగా పావులు కదుపుతున్నారు. ఇక ఓటర్లను మద్యం మత్తులో నింపేందుకు కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వైన్‌షాపులు బంద్ అయ్యాయి. సీ విజిల్ ద్వారా ఎవరు ఫిర్యాదు చేసినా, వెంటనే యాక్షన్ తీసుకుంటున్నామని ఈసీ చెబుతోంది! ప్రలోభాలకు గురిచేసినా, డబ్బు, మద్యం, ఇతరాత్ర ఏమైనా ఉంటే నిర్భయంగా కంప్లయింట్ చేయవచ్చని ఎన్నికల కమిషన్ కోరుతోంది! డబ్బు, మద్యం పంపిణిపై ఈసీ గట్టి నిఘా పెట్టింది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా వాహనాల తనిఖీ ముమ్మరంగా సాగుతోంది. సరిహద్దుల్లో ఎక్కడికక్కడ చెక్ పోస్టులు పెట్టారు. ఫోర్ వీలర్, టూ వీలర్ తేడా లేకుండా తనిఖీ చేస్తున్నారు. ఈసీ నిబంధనల మేరకు నాన్ లోకల్స్, నియోజకవర్గానికి చెందని నేతలు వెంటనే అక్కడి నుంచి వెళ్లిపోతున్నారు. కరీంనగర్ జిల్లా కొత్తపల్లిలో డబ్బులు పంచుతున్నారంటూ ప్రత్యర్థి పార్టీలపై ఆరోపణలు చేశారు బండి సంజయ్. అటు గోషామహల్ లోనూ రాజాసింగ్ ఇలాంటి ఆరోపణలే చేశారు.అన్ని పార్టీలకూ సైలెంట్ డే రోజు కీలకంగా మారనుంది. ఓటర్ మూడ్‌ను బట్టి అన్ని పార్టీలు పోల్ మే.

# పోలింగ్‌కు సర్వం సిద్ధం

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్`భవేష్ మిశ్రా**
**జిల్లా వ్యాప్తంగా 317 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు**
**ఫ్రీ, ఫేర్, ట్రాన్స్పరెంట్ పోలింగ్ లక్ష్యం**
**ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కు వినియోగించు కోవాలి**



భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రజలు పెద్ద ఎత్తున తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా కోరారు. సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30వ తేదీన జరగబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల కోసం భూపాలపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 8మండలాల లో 317 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 93 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను,17 మావోయిస్టు ప్రభావిత ప్రాంత పోలింగ్ కేంద్రాలుగా గుర్తించమన్నారు. మొత్తం భూపాలపల్లి నియోజకవర్గం వ్యాప్తంగా 273633 ఓటర్లు ఉండగా అందులో మహిళా ఓటర్లు 137743మంది పురుష ఓటర్లు135884మంది తర్డ్ జెండర్ ఓటర్లు6గురు సర్వీస్ ఓటర్లు 170మంది ఎన్.ఆర్.ఐ ఓటర్ల 8 మంది ఉన్నారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. 205 పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరుగుతుందని105 పోలింగ్ కేంద్రాలలో సీ.సీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు. వృద్దులు ,వికలాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్ ను, ఆటోను ఏర్పాటు చేశామన్నారు.ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక వసతులు అన్నింటినీ కల్పించామని తెలిపారు. ఇప్పటికే ఓటు ఫర్ హోమ్ ద్వారా ఫాం 12 డి అప్లై చేసుకొని 137 మంది నడవలేని వారు ఇంటి వద్ద నుండి ఓటు వేయడానికి దరఖాస్తు చేసుకోగా అందులో125 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రాలలో 200 నుండి 14వందల మంది వరకు ఓటర్లు ఉన్నారన్నారనీ 30వ తేదీ న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని సాయంత్రం నాలుగు గంటల తర్వాత పోలింగ్ కేంద్రాలలోపల ఓటర్లకు టోకెన్లు పంపిణీ చేసి వారి ఓటు హక్కు వినియోగించుకునేలా చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 25 తేదీ వరకు 97.64శాతం ఓటరు స్లిప్ లను పంపిణి చేయడం జరిగిందని భూపాలపల్లి నియోజకవర్గంలో ఇంకా ఎవరైనా ఓటర్లకు సమస్యలు ఉంటే 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా తమ సమస్యలను పరిష్కారం చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 30వ తేదీ వరకు అప్లై చేసుకున్న 3500 మంది ఓటరు కార్డులు అందించడం జరుగుతుందని ఈ సారి భూపాలపల్లి లో పని చేస్తు ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ పంపిణి చేయగా ఈ రోజు వరకు 2095 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని, 170 మంది డిఫెన్స్ ఉద్యోగులకు ఓటు హక్కును కల్పించాం అన్నారు. 2018 తో పోలిస్తే ఈ ఎన్నికలలో 20వేల మంది కొత్తగా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉన్నారని అన్నారు. 2018 సంవత్సరంలో భూపాలపల్లి నియోజక వర్గంలో 82 శాతం పోలింగ్ నమోదైందనీ కానీ ఇప్పుడు అది ఎక్కువ కాబోతుందన్నారు. 25 వేల నుండి 30 వేల. వరకు తప్పుడు ఓట్లు తొలగించడం జరిగిందని తెలిపారు. ఈసారి 24 మంది అభ్యర్థులు పోటీలో ఉండడం వల్ల పోలింగ్ కేంద్రాలలో రెండు బి.యు లు ఎర్పాటు చేశాం అన్నారు. ఓటర్లు తాము ఓటు వేసిన తర్వాత వీవీ ప్యాట్ లో తాము ఏ అభ్యర్థికి ఓటు వేశారో చూసుకోవచ్చు అన్నారు. ఓటర్లు ఓటరు స్లిప్ తో పాటు ఓటరుకార్డు లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డు ద్వారా ఓటు వేయవచ్చునని పోలింగ్ స్టేషన్ లోకి 100 మీటర్ల దూరం వరకు సెల్ ఫోన్ కు అనుమతి లేదన్నారు. భారీ సంఖ్యలో ఓటర్లు తమఓటు హక్కు వినియోగించు కోవాలనీ నియోజవర్గంలోని ఓటర్లు ఫ్రీ,ఫేర్, ట్రాన్స్పరెంట్ గా ఓటు హక్కు వినియోగించు కోవాలఅన్నారు. ఎన్నికల ప్రచారం ముగిసిన నేపథ్యంలో అన్ని మండలాలలో తహసిల్దార్ ల ద్వార పరిశీలన జరుగుతుందని నియోజక వర్గం వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉందనీ ఎలాంటి సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుమతి లేదన్నారు. నియోజవర్గంలోని ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురి చేసిన ,ఎన్నికలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన సి విజిల్ మొబైల్ యాప్ ద్వారా పిర్యాదు చేయవచ్చని తెలిపారు.ప్రజలు 50వేల కంటే ఎక్కువ డబ్బు తమ వద్ద ఉంటే వాటికి సంబందించిన ఆధారాలు ఉంచుకోవాలనీ నియోజవర్గం వ్యాప్తంగా బబబి టీమ్స్ లబబి టీమ్స్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ జరుగుతుందని అన్నారు. ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది 3 రకాలుగా ఉంటారనీ 317 పోలింగ్ స్టేషన్ లలో 1520 మంది సిబ్బంది పాల్గొంటారని వారితో పాటు 1200 మంది పోలిస్ సిబ్బంది 1000 మంది ఇతర సిబ్బంది,మొత్తం 4000 మంది సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొంటారని తెలిపారు.ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి 32 లక్షలు డబ్బు సీజ్ చేయటం జరిగిందనీ తెలిపారు.

# అయ్యా.. నో... ఎస్‌లు...

తెలంగాణ వీణ, విజయవాడ : ఐఎస్, ఐపీఎస్ అధికారులు చాలా గుంభనంగా అసలేమీ తెలియనట్లు ఉంటారు వారు ప్రత్యక్షంగా ప్రజలలోకి రారు. సర్వేలు చేయరు. విశ్లేషణలు చెప్పరు.. కానీ, రాజకీయ క్షేతంలో ఎక్కడెక్కడఏమేం జరుగుతోందో ఇట్టే పట్టేస్తారు. పసిగట్టేస్తారు. రాజకీయలతో అసలు ఏమాత్రం సంబంధం లేనట్లుండే వీరు ఆ రాజకీయ పరదాల చాటున ఏం జరుగుతుందో కళ్ళు మూసుకుని కూడా చూసేయగలరు. అందుకు తగ్గట్టుగా తమ స్త్రాటజీలు మార్చుకుంటారు. ఇప్పుడు ఏపీలో అదే జరుగుతోంది. ప్రభుత్వ ఉన్నతాధికారులు వరసగా క్యూ కట్టి మరీ రహస్యంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలుస్తున్నారు. అంటే మాజీ ముఖ్యమంత్రి మళ్ళీ ముఖ్యమంత్రి కావడం ఖాయమనే నిజాన్ని అధికారులు ఇప్పటికే.. ఇప్పటికే ఏమిటి ఎప్పుడో పసిగట్టారు. అందుకే, అలా ఒకరివెంట ఒకరుగా ఐఏఎస్, ఐపీఎస్‌లు ఏదో విధంగా చంద్రబాబును కలుసుకునేందుకు తహతహలాడుతున్నారు. నిజానికి, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్సారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లోనే, జగన్మోహన్ రెడ్డి అధికారులను అడ్డగోలుగా వాడుకున్నారనే ఆరోపణలున్నాయి. జగన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల్లోనూ ఐఎఎస్, ఐపీఎస్ అధికారులు బుక్కయ్యారు. జైలు పాలయ్యారు. అలాగే జగన్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా సీఎస్, డీజీపీలతో సహా అనేక మంది ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు కోర్టుబోనెక్కారు. అవమానాలు ఫేస్ చేశారు. చీవాట్లు తిన్నారు. అయినా తాము చేసిది, చేస్తున్నది తప్పేనని తెలిసినా కొందరు అధికారులు ముఖ్యమంత్రి, మంత్రులు, సలహాదారుల ఒత్తిళ్ళకు తలొగ్గి పని చేస్తున్నారు. ముఖ్యంగా పోలీసు అధికారులు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలను అనేక విధాల వేధింపులకు గురిచేశారు. ఇప్పుడు అలాంటి వారంతా, ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో నే తాము అడ్డగోలు నిర్ణయాలు తీసుకోక తప్పడం లేదని ప్రైవేటు సంభాషణల్లో వాపోతున్నారు.అలాంటి వారు ఇప్పుడు గతంలో చంద్రబాబు నాయుడుతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తూ... తమ తప్పుల్ని మన్నించేయాలని ముందుగానే వేడుకోవడానికి రెడీ అయిపోతున్నారు. మరీ ముఖ్యంగా ఏపీ సీఐడీలో పనిచేస్తున్న వారు చంద్రబాబుని ఎలాగైనా కలిసి తమ తప్పేమీ లేదని, పై అధికారులు, రాజకీయ పెద్దలు ఆడుతున్న జగన్నాటకంతో తాము పావులమంటూ చెప్పుకునేందుకు దారులు వెతుక్కుంటున్నారు. అలాంటి దారులేవీ కనిపించని అఖిల భారత సర్వీస్ అధికారులు ఇప్పుడు తప్పించుకోవడానికి రెడీ అయిపోతున్నారు. ఎలాగోలా రాష్ట్రం వదిలి వెళ్లిపోతే చాలని భావిస్తున్నారు. ఢల్లీ సర్వీస్ కు వెళ్లేందుకు దరఖాస్తులు చేసుకుంటున్నారు. వీరిలో కొందరు జగన్ రెడ్డి సర్కార్ వచ్చాక వివిధ చోట్ల నుంచి డిప్యూటేషన్ పై ఏపీకి జగన్ ఏరికోరి తెచ్చుకున్న వారు కూడా ఉన్నారు. మరికొందరు రాష్ట్ర సర్వీస్ అధికారులు కూడా ఉన్నారు. వీళ్లందరికీ జరిగిందేమిటో తెలుసు, తమ తప్పిదాలేమిటో కూడా తెలుసు. ప్రభుత్వం మారితే ఏం జరుగుతుందో తెలుసు. జైలుకు వెళ్లే పరిస్థితి ఎదురౌతుందన్న ఆందోళన వీరిలో ఏర్పడిరదని అంటున్నారు. అందుకే అందుకే ముందుగానే సర్దేసుకుని రాష్ట్రం వదిలిపోయేందుకు దారులు వెతుక్కుంటున్నారు. కేంద్ర సర్వీసులకు వెళ్లేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. మళ్లీ మనమే వస్తామని ఏపీ ప్రభుత్వ పెద్దలు ఎంతగా చెబుతున్నా బాబూస్ నమ్మడం లేదు. మళ్లీ జగన్ సర్కార్ వస్తే తిరిగి వస్తాం కానీ ఇప్పుడైతే మమ్మల్ని రిలీవ్ చేసేయండని, ఎన్వోసీ ఇవ్వండనీ బతిమలాడుకుంటున్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో జగన్ సర్కార్ కొందరికి ఎన్వోసీ ఇచ్చేసింది. ఇలా రాష్ట్రం వదిలి వెళ్లిపోవాలని భావిస్తున్న వారిలో సీఐడీలో పని చేసిన సంజయ్, సునీల్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారి రామకృష్ణ, ప్రవీణ్ ప్రకాష్ సహా.. పది మంది ఉన్నారు. కేంద్ర సర్వీసులకు వెళ్లిపోయినంత మాత్రానా చేసిన తప్పిదాలన్నీ చెరిగిపోయే పరిస్థితి ఉండదని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

**సామాజిక వర్గానికే ప్రాధాన్యమా...**

వైసీపీ ప్రభుత్వం ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులను కేంద్రం నుంచి డిప్యూటేషన్ పై తెచ్చి కీలక పోస్ట్ లలో పెట్టారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. కేంద్రంలోని వివిధ సర్వీసుల నుంచి 16 మందిని డిప్యూటేషన్ పై తీసుకు రాగా వారిలో 10 మంది జగన్ సామాజిక వర్గానికి చెందిన వారే అంటూ లిస్ట్ విడుదల చేశారు. కీలక శాఖలలో సొంత సామాజికవర్గ అధికారులను నియమించి జగన్ దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. సొంత వర్గం అధికారులతో రాష్ట్రాన్ని దోచేస్తూ, ప్రశ్నించిన బడుగుల ప్రాణాలు తీస్తున్నారన్నారు. రాష్ట్రంలో, ఇతర వర్గాల్లో సమర్థులైన అధికారులు లేరా అంటూ అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఒకే వర్గం అధికారులకు పెత్తనం, కీలక పదవుల్లో నియమించడంపై సీఎం జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు''ఇసుక దందాకు వెంకట్ రెడ్డిని తెచ్చారు. దోపిడీని ప్రశ్నించిన వరప్రసాద్ అనే దళిత యువకుడికి శిరోముండనం చేశారు. మద్యంలో సొంత బ్రాండ్ల ద్వారా జగన్ దోపిడిని ప్రశ్నించిన ఓమ్ ప్రకాష్ అనే దళిత యువకుడిని చంపేశారు. డిఫెన్స్ ఎస్టేట్ సర్వీస్ అధికారి ధర్మారెడ్డికి టీటీడీ ఈఓ పదవి కట్టబెట్టారు. తిరుమల పవిత్రత దెబ్బతీశారు. కోస్ట్ గార్డ్ సర్వీస్ జి.వి. వెంకట రెడ్డికి డైరెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ పోస్ట్ ఇచ్చారు. ఆయనకు గనుల గురించి ఏమి తెలుసు. ఇప్పటికే రూ.40 వేల కోట్లు దోచేశారు.రైల్వే ట్రాఫిక్ సర్వీస్ వాసుదేవ రెడ్డికి ఏపీ బెవరేజస్ కార్పొరేషన్ ఎండీ ఇచ్చి సొంత బ్రాండ్స్ తో అవినీతి చేస్తున్నారు. తుమ్మా విజయ్ కుమార్ రెడ్డికి ఐ అండ్ పీఆర్ కమిషనర్ కట్టబెట్టారు. రైల్వే పర్సనల్ సర్వీస్ రమణా రెడ్డి కి ఎన్.ఆర్.ఇ.డి. క్యాప్ విసి అండ్ ఎండీ, రైల్వే అకౌంట్ సర్వీస్ మధుసూధన్ రెడ్డికి ఫైబర్ నెట్ ఎండీ, రైల్వే పర్సనల్ సర్వీస్ రెడ్డి సి.ఎన్. దివాన్ రెడ్డికి విద్యా మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ఎండీ, ఐఆర్ఎస్ చిలకల రాజేశ్వర్ రెడ్డికి స్పెషల్ కమిషనర్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, ఐఆర్ఎస్ ఎం. రమణారెడ్డికి సీఇఓ ఏపీ టవర్స్ పోస్ట్, కేంద్రంలో చీఫ్ ఇంజినీర్ ఎస్.వి.కె. రెడ్డికి వాటర్ వేస్ సీఈఓ పదవులు కట్టబెట్టారు. వీటికి సీఎం జగన్ సమాధానం చెప్పగలరా? . అక్రమాలకు పాల్పడిన అధికారులు రేపు రాష్ట్రం వదిలి పారిపోయినా వదిలేది లేదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# రంగారెడ్డి జిల్లాలో ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**అత్యధికంగా పోస్టల్ బ్యాలెట్ లు వినియోగించుకున్నారు**
**రంగారెడ్డి ఎన్నికల అధికారి , కలెక్టర్ భారతీ హిలికెరీ**

తెలంగాణ వీణ, రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లాలో ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని రంగారెడ్డి ఎన్నికల అధికారి , కలెక్టర్ భారతీ హిలికెరీ తెలిపారు. రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండలం మంగల్ పల్లి లోని సీవీఆర్ కళాశాల లొ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని రంగారెడ్డి ఎన్నికల అధికారి , కలెక్టర్ భారతీ హిలికెరీ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 3453 పోలింగ్ కేంద్రాలు ఉండగా, మొత్తం 15,212 మందిని పోలింగ్ విధుల కోసం నియమించడం జరిగిందన్నారు. 20 శాతం రిజర్వు సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రతి నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఐదు పోలింగ్ కేంద్రాల చొప్పున మహిళా బృందాలను, ఒక దివ్యాంగుల బృందం, ఒక యువతతో కూడిన పోలింగ్ బృందాలను ఎంపిక చేయడం జరిగిందని వివరించారు. పోలింగ్ కోసం తగు భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ను జిల్లాలో అత్యధికంగా వినియోగించుకున్నారని తెలిపారు.

